నవతెలంగాణ
మెదక్
1
శుక్రవారం | 23 ఆగస్టు 2024 | www.navatelangana.com

తహసీల్దార్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-అమీన్‌పూర్ : అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ప్రదీప్ కుమార్‌ను వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి. నాగేశ్వరరావు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో అమీన్ పూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి, తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పశువులకు వైద్యం చేయడానికి అందుబాటులో ఉండని వెటర్నరీ డాక్టర్ ప్రదీపుకుమార్‌ను వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. 2018 నుండి ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తుచేశారు. బర్రెలు,మేకలు,కుక్కలను పశు వైద్య ఆసుపత్రి కిష్టారెడ్డి పేట కు తీసుకు వెళ్తే ఏనాడు అందుబాటులో ఉండడం లేదన్నారు. గాలి కుంటూ టీకాలు,ఇతర మందులు అందుబాటులో లేవని అన్నారు. గండి గూడెం, కాలనీ,బొమ్మనకుంట, జానకం పేట,దాయర, ఐలాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు.గతంలో ఎన్నో సార్లు విన్నవించినా ఫలితం లేదని అన్నారు.వెంటనే ప్రదీప్ కుమార్‌ను ట్రాన్స్ఫర్ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్ర తరం చేస్తామని జిల్లా అధికారులను హెచ్చరించారు. రాజు,జీతయ్య,ఆంజనేయులు, ఇతరులు పాల్గొన్నారు

కోల్‌కత్తా సంఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

కోల్‌కత్తాలో జరిగిన సంఘటనకు నిరసనగా సంగారెడ్డి బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పవన్ సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినమైన శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరుత్వం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ కౌన్సిల్ నాయకులు తేజస్విని, అమూల్య, కవిత, బ్యాంకు నాయకులు హరీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో నలుగురికి విద్యుత్ షాక్

అక్కడికక్కడే మహిళ మృతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇంట్లో గురువారం విద్యుత్ షాక్ రావడంతో భైర ఐలవ్వ (60) అక్కడికక్కడే మృతి చెందింది.విషయాన్ని గమనించిన పొరుగింటి భైర ఐలయ్య చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురిని ప్రాణాలతో కాపాడారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన భైర అంజయ్య కుటుంబం రేకుల షెడ్డులో నివాసం ఉంటుంది. కుంటుంబానికి చెందిన అంజయ్య భార్య ఐలవ్వ,కొడుకు అనిల్, కోడలు రమ్య, కూతురు శ్యామల గురువారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి రాగా ఇంటి ఆవరణలో దండెంపైన ఆరేసిన బట్టలు తీసే క్రమంలో విద్యుత్ సర్వీస్ వైరు తేలి రేకులకు తాకడంతో మొదట ఐలవ్వ విద్యుత్తు షాక్‌కు గురికాగా ఆమెను రక్షించే క్రమంలో మిగతా ముగ్గురు విద్యుత్ షాక్‌కి గురయ్యారు. విషయాన్ని గమనించిన పొరుగు ఇంటి భైర ఐలయ్య చాకచక్యంగా వ్యవహరించి కర్ర సహాయంతో విద్యుత్ సరఫరాను నిలిపి వేయడంతో ప్రమాదం నుండి మిగతా ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. వీకిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సైబర్ నేరాల గురించి జిల్లా ప్రజలను అప్రమత్తం చేయాలి

సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గం.
జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సైబర్ నేరాల గురించి జిల్లా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గమని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపీకె ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి, సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు.సైబర్ బాధితులు కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బును త్వరగా బాధితుల ఖాతాలోకి చేరేవిధంగా కృషి చేయాలని, అందుకు సంబంధించిన అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలఅని అన్నారు. రీఫండ్ విషయంలో ఎలాంటి సమస్యలున్న అట్టి సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.వాట్స్ అప్ గ్రూప్ లలో అనవసర ఫార్వార్డ్ మెసేజ్ లు, అనవసర లింక్స్ పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ. సంజీవరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

కలకత్తాలో వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమితపై అత్యాచారం చేసి చంపిన కామాంధులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. మౌమిత ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ అత్యాచారం సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు స్పందించకుండా నిందితుడిని కఠినంగా శిక్షించకుండా కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. దేశంలో ఉన్న మహిళలకు, విద్యార్థినీలకు రక్షణ కల్పించడంలో కేంద్రంలో ఉన్న బీజేపీ పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రక్షణ కల్పించడంలో పాలకులు అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అత్యాచార నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలను గౌరవించాలని, విద్యార్థినీలపై జరుగుతున్న అఘాయిత్యాలని ఆపడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ బాధ్యులు కార్తీక్, శివ నిరంజన్, కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ఎంపీ, కలెక్టర్‌లకు వినతి

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలం శివనగర్ వాసులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతికి మెదక్ ఎంపీ రఘునందన్ రావులకు స్థానిక గ్రామస్తులు జిన్నారం మండల బీజేపీ నాయకులు గురువారం ప్రత్యేకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. 20 ఏళ్ల కిందట అప్పట్లో ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం 13 ఎకరాలను తోళ్ల కార్ఖానాకు ఒక్కొక్కరికి 300 గజాల చొప్పున కేటాయించగా వాటిలో కొందరు మాత్రమే కారణాలు ఏర్పాటు చేశారని మిగతా ఖాళీ స్థలంలో ఎల్ఈడి పార్క్ పక్కన ఇండ్ల కన్స్ట్రక్షన్ జరుగుతోందని తగిన చర్యలు తీసుకొని గ్రామస్తులకే ఇళ్ల స్థలాలు కేటాయించాలని చర్యలు తీసుకోవాలని, గవర్నమెంట్ ఆధీనంలో ఉన్న 20 ఎకరాల స్థలాన్ని శివానగర్ గ్రామస్తులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు . ఈ అంశంపై మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్‌తో చర్చించినట్లు జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు జగన్ రెడ్డి బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ జిన్నారం మండల బిజెపి ఉపాధ్యక్షులు కమ్మరి కృష్ణ, శివనగర్ బిజెపి బూత్ అధ్యక్షులు మల్లెల ఆదిత్య వర్ధన్, జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు జగన్ రెడ్డి, మహేష్ యాదవ్, సుధాకర్ బృందం పాల్గొ న్నారు.

ప్రజా పాలన రికార్డుల పరిశీలన

జడ్పీ సీఈవో జానకి రెడ్డి

నవతెలంగాణ-జోగిపేట



ప్రజాపాలన, పరిపాలన విభాగానికి సంబంధించి పలు రికార్డులను జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ప్రజా పాలనలో దరఖాస్తుల సవరణ సరిగా జరుగుతుందా లేదా అని సమీక్షించి తగు సూచనలను చేశారు. అనంతరం సంగుపేట క్రీడా ప్రాంగణ ప్రాంతంలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం ప్రాంగణంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీఓ అశోక్, ఏపీఓ అర్చన, పంచాయతీ కార్యదర్శి లీల సాయి పాల్గొన్నారు.

నేలపైనే విద్యార్థుల చదువులు

- మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల దుస్థితి
- అధికారులు పాఠశాల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి
- డబుల్ డెస్కుల్లేక విద్యార్థుల ఇక్కట్లు
- సత్వరమే డెస్కులందించాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రణాళికలో సుమారు రూ.41.5 లక్షల అంచనా నిధులతో 2019 జూన్ 30న అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.73.50 లక్షల ఎంఒఎంబీ అంచనా నిధులతో మన ఊరు-మన బడి ప్రణాళికలో పాఠశాల నిర్మాణం పూర్తి చేసి 2023 జూలై 03న అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు.ప్రస్తుతం పాఠశాలలో 88 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కొత్త భవనానికి వచ్చాము హాయిగా ఉండొచ్చని విద్యార్థులు అనుకున్నట్టున్నారు. తీరా చూస్తే అసలు సమస్య మొదలైంది. డబుల్ డెస్కుల్లేక విద్యార్థులకు నేలపైనే బోధన సిబ్బంది విద్యను బోధిస్తున్నారు. మన ఊరు-మన బడి ప్రణాళికలో డబుల్ డెస్కులను అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆశలు అడియాశలయ్యాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

నేలపైనే విద్యాబోధన

చిన్న చిన్న పాఠశాలల్లో ప్రస్తుతం బెంచీలు ఉన్నాయి. లక్షలు వెచ్చించి సకల హంగులతో నూతనంగా నిర్మించిన పాఠశాలలో కనీసం ఒక్క బెంచీ కూడా లేదంటే విద్యాశాఖాధికారుల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తరగతి గదుల్లో విద్యార్థులు నేలపైనే కూర్చుని విద్యనభ్యసిస్తున్నారు. కనీసం విద్యార్థులకు బెంచీలు ఏర్పాటు చేయలేని దుస్థితి విద్యాశాఖలో నెలకొనడం గమనార్హం. 1 నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు కింద కూర్చోవాడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.





రూ. కోట్లతో సుందరమైన భవనం నిర్మించారు. అత్యాధునిక హంగులతో తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మాణం చేశారు. నీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఇదంతా బాగానే ఉన్నా అసలు సమస్య ఇక్కడే ఉంది. ఆ పాఠశాల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు నేలపైనే విద్యాబోధన తప్పడంలేదు. ఒకటి కాదు రెండు కాదు పాఠశాల ప్రారంభం నుంచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ ఒక్క అధికారి కూడా ఆ పాఠశాల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కనిపించలేదు. అధిక సంఖ్యలో విద్యార్థులున్న పాఠశాలలో పడుతున్న అవస్థలివి.

డిప్యూటేషన్ పై ప్రధానోపాధ్యాయుడు..?

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే డిప్యూటేషన్ పేర మరో గ్రామ పాఠశాలకు వెళ్లడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలోని విద్యార్థుల విద్యాబోధన, నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాల్సిన ప్రధానోపాధ్యాయుడు డిప్యూటేషన్ పై వెళ్లడంతో పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందేవరంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

సత్వరమే డబుల్ డెస్కులందించాలి

కార్పోరేట్ దీటుగా సకల వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తుందని ప్రచారం చేసిన విద్యశాఖాధికారులు అభం శుభం తెలియని ప్రాథమిక స్థాయి పాఠశాల విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. ఇప్పటికైన విద్యశాఖాధికారులు మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు డబుల్ డెస్కులను సత్వరమే అందించాలి.

-విద్యార్థుల తల్లిదండ్రులు, బెజ్జంకి.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లతో సామాజిక న్యాయం

- రాజ్యాంగం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- 78 ఏళ్ల భారత దేశ స్వాతంత్రం-ఎదురవుతున్న సవాళ్లు" అంశంపై సెమినార్

నవతెలంగాణ-సంగారెడ్డి

నూటికి ఎనభై శాతం పెరిగిన ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల మెజారిటీ ప్రజలకు సరైన విద్య ఉపాధి అవకాశాలు అందటం లేదని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం, రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ పిలుపునిచ్చారు. గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో 78 ఏళ్ల స్వాతంత్ర రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్లు అంశంపై సంగారెడ్డిలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకి అమ్మేసిందన్నారు. రోజురోజుకీ ప్రైవేటు రంగం పెరుగుతుందని అందులో అట్టడుగు ప్రజలకు రిజర్వేషన్ లేకపోవడం వల్ల విద్యా ఉపాధి ఆశించినంతగా అందడం లేదన్నారు. ప్రైవేట్ రంగం పెరుగుదల వల్ల సామాజిక న్యాయం సమాధి చేయబడుతుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలన్నారు దళిత గిరిజన బలహీన వర్గాల పట్ల బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బిల్ పెట్టాలన్నారు. కులగణన చేపట్టాలన్నారు. బీజేపీ కులగణనకు అగ్రకుల ఆదిపత్యంతో అడ్డుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా దళితులు 20% ఉండగా కేంద్ర బడ్జెట్‌లో మాత్రం 11% నిధులు కేటాయించి అందులో కేవలం 3.2 శాతం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు .రాజ్యసభలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ఎందుకు రిజర్వేషన్లు అమలు చేయట్లేదని ప్రశ్నించారు ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ పెట్టాలని వాదించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు దళితులలో ఒకరో ఇద్దరో సంపన్న వర్గం పెరిగితే వారి రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ చర్చించడం సరికాదన్నారు. రాష్ట్రంలో దళితులపై పోలీసుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఎస్సి ఎస్టీ ఎట్రాసిటీ చట్టాన్ని చిత్తశుద్ధితో పకడ్బందీగా అమలుచేయలన్నారు రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి దాసు, మహేష్, జిల్లా నాయకులు శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



అరవై శాతం రైతులకు రుణ మాఫీ కాకున్నా విజయోత్సవ ర్యాలీలా

- ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి
- రుణ మాఫీ కాని వారిలో సన్న చిన్నకారు రైతులే అధికం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



అరవై శాతం మంది రైతులకు రుణమాఫీ కాకుండానే కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సిగ్గు లేకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం రైతాంగాన్ని మోసగించడమేనని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. చేర్యాల, కొముురవెల్లి, మద్దూరు,దూలిమిట్ట మండలాల సీపీఐ(ఎం) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆముదాల మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రెండు లక్షల వరకు రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయకుండానే చేర్యాల మండల కేంద్రంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రైతులందరికీ రుణమాఫీ చేశామని సంబరాలు జరుపుకోవడం, ర్యాలీ తీయడం సిగ్గుచేటన్నారు. ఒక వైపు రైతులు రుణ మాఫీ కాకా బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతుంటే మాఫీ చేశామని సంబరాలు జరుపుకోవడం రైతాంగాన్ని మోసగించడమేనన్నారు.రుణమాఫీ కానీ రైతులలో సన్న చిన్నకారు రైతులే అధికంగా ఉన్నారని వారంతా వ్యవసాయ పనులు వదులుకొని బ్యాంకులు, వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన హామీ ఇచ్చి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో భాగంగా కౌలు రైతులకు రూ. 15 వేలు ఆర్థిక సహాయం, రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించాలని కోరారు. రెండు లక్షల వరకు రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రుణమాఫీ కానీ రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చేర్యాల,మద్దూరు మండలాల కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, కొమురవెల్లి మండల నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, నాయకులు బండకింది బాల నారాయణ, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దేవుళ్లపై ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర సీఎం

- రైతులను బిచ్చగాళ్లగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



రైతుల రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం పక్కన పెట్టి సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. సాంకేతిక కారణాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రూ.1లక్ష రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు కాలేదని విమర్శించారు. సీఎంతో సహా మంత్రులు సైతం రుణమాఫీపై పూటకో మాట చెబుతున్నారని, రుణమాఫీకి 31వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి రూ.17వేల కోట్ల రుణాలే మాఫీ చేయడం కాంగ్రెస్ దొంగ మాటలకు నిదర్శనమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను రాజులుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్ళుగా చేస్తుందని విమర్శించారు.ధర్నాలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల మాజీ ఎంపీపీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు, బీఆర్ఎస్ పార్టీ మూడు మండలాల అధ్యక్షులు, బీఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, నాయకులు ము స్త్యాల బాల నర్సయ్య, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల మృత్యువాతతో తల్లడిల్లుతున్న సాయి కిరణ్ కుటుంబం

- కాలుష్యపు రక్కసికాటుకు గేదెలు మృతి

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలో కాలుష్య జలాలను సేవించి గేదెలు మృతి చెందిన సంఘటనలో కాలుష్యపు రక్కసికాటుకు వరుసగా రోజు రోజు తమ గేదెలు మృత్యువాతకు గురవుతున్నాయంటూ జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధి కిష్టయ్య పల్లికి చెందిన సుదర్శన్ కుటుంబ సభ్యులు సాయికిరణ్ బృందం తీవ్రమైన మనోవేదన వెలిబుచ్చారు. గురువారం నాలుగు ఐదు గేదెలు మృత్యువాత పడ్డాయని గడచిన నాలుగైదు రోజులుగా దాదాపు 14 వరకు మూగజీవాలను కాలుష్యపు వివిధ రసాయన ఘన జలాలు బలి తీసుకున్నాయంటూ సాయి కిరణ్ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డపోతారం గ్రామపంచాయతీ ప్రతి గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు నాయకులంతా కలిసి పిసిబి మెంబర్ సెక్రటరీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన మరుసటి రోజు కూడా తమ గేదెలు మృత్యువాత గురవడంతో తమకు దిక్కు ఎవరంటూ ప్రశ్నించారు. దాదాపు 25 లక్షల పైచిలుకు విలువ గల పాడి పశు సంపదను కోల్పోయామంటూ సదరు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రసాయన పరిశ్రమలు విచ్చలవిడిగా కాలుష్య జలాలను వదులుతుండడం స్థానికంగా గల అయ్యమ్మ చెరువు కిష్టయ్య పల్లి చెరువు పచ్చని పంట పొలాలు ప్రకృతి సంపద విధ్వంసం కావడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది అంటూ కాలుష్య పు జలాల రక్కసికాటుకు తమ పాడి గేదలు బలైపోయాయంటూ బాస్ శెట్టి గారి సాయికిరణ్ బృందం బోరున విలపించారు. తమ తల్లిదండ్రుల వారసత్వంగా పాడి గేదెల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవడంతోపాటు కాలుష్య పరిశ్రమల విచ్చలవిడిగా విడత రసాయన ఘన పదార్థాలతో కూడిన జలాలు వెదజల్లుతున్న తీరుపై ఉక్కు పాదం మోపి గడ్డపోతారం పరిసర గ్రామాల ప్రజారోగ్య పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సాయి కిరణ్ బృందం విజ్ఞప్తి చేశారు.



డిఫెన్స్ నకిలీ మద్యం బాటిల్ పట్టివేత

- 44 మద్యం బాటిల్లతో పాటు కారు స్వాధీనం.
- ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్




అక్రమంగా తరలిస్తున్న నకిలీ మద్యం బాటిల్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి కొత్తూరు పి గ్రామం వద్ద బీదర్ వైపు నుంచి వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో నకిలీ మద్యం బాటిళ్ల లభించినట్లు తెలిపారు. ఈజీ మనీ కోసం చాలామంది చాలా రకాలైన విద్యలు ప్రదర్శిస్తూ అమాయకులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న ఘటనలు అనేకంగా చూస్తున్నాం.. కానీ దేశ గౌరవ ప్రతిష్టలను దేశ భద్రతను కాపాడుతున్న సైనికులకు వృత్తిపరంగా అందించే డిఫెన్స్ మద్యం బాటిళ్లలో నకిలీ మద్యం నింపుతూ సొమ్ము చేసుకుంటున్న ప్రబుద్ధులు పుట్టుకొస్తున్నారు. సైనికులకు తమ వృత్తిపరంగా డిఫెన్స్ మద్యం బాటిల్లను తగ్గింపు ధరలకు ప్రభుత్వాలు ఇస్తుంటాయి. ఇలాంటి ఖాళీ బాటిళ్లను జమ చేసి అందులో నకిలీ మద్యాన్ని నింపి డిఫెన్స్ బాటిల్స్‌గా అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఘటన జహీరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి హైదరాబాదుకు తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం సరఫరా చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్న బీదర్‌కు చెందిన అభిషేక్ 44 మద్యం బాటిల్లను ఒక కారులో తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు కోతూర్ బి ప్రాంతంలో పట్టుకున్నారు. కారులో 100 పేపర్ బాటిల్స్‌తో పాటు, బ్లాక్ అండ్ వైట్ మద్యం బాటిళ్ల ఉన్నాయి. బాటిల్లతోపాటు కారు విలువ కలిసి మొత్తం రూ.7,30 లక్షల మేర ఉంటుందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ హరికిషన్‌తోపాటు సిబ్బంది నకిలీ మద్యం బాటిళ్లను పట్టుకున్నారు.

రైతుల మాఫీ కోసం ఆందోళన

బ్యాంకుల్లో బారులు తీరిన రైతులు
అందరికీ మాఫీ చేయాలి
రైతులకు 2513 మందికి మాఫీ డబ్బులు ..
అదనపు బ్యాంకు ఏర్పాటు చేయాలి ..

నవతెలంగాణ - న్యాల్ కల్



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన పూర్తిస్థాయిలో మాఫీ జరగలేదని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. కొంతమందికి రుణాలు మాఫీ అవ్వడంతో ఆందోళన గురవుతున్నారు. రెండు లక్షల లోపు ఉన్న రైతులు మాఫీ కాకపోవడం కంగారు పడుతున్నారు. బ్యాంకులో గంటలపాటు క్యూ కడుతున్నారు. అధిక ఖాతాలు ఉండడం రద్దీ ఎక్కువైంది బ్యాంకుల చుట్టూ ఉదయమే ప్రదక్షణలు చేస్తున్నామని మరో బ్యాంకు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు కొత్తూరు (బి) కెనరా బ్యాంకులో రైతులకు మూడు విడతలగా రెండు లక్షలలోపు ఉన్న రుణాలు మాఫీ రూ.31.32 కోట్లు ప్రభుత్వం మాఫీ చేయడం జరిగింది. 5,800 పైచిలుకు క్రాప్ లోన్ ఖాతాలు ఉన్నట్లు బ్యాంక్ మేనేజర్ తుల్జారాం తెలిపారు.

జీతాల చెల్లించే వరకు సమ్మె ఆగదు

నవతెలంగాణ -న్యాల్ కల్

మిషన్ భగీరథ కార్మికులు చాలీచాలని జీతాలతో ఎన్నో నెలలు తరబడి చెల్లించడం లేదని కార్మికులు ఆందోళన తీవ్రతరం చేశారు. రాఘవపూర్ మిషన్ భగీరథ ఫిల్టర్ వద్ద ఎనిమిది రోజుల కొనసాగుతున్న కార్మికులు సమ్మె బాట పట్టారు తమ సమస్యల జీతాలు పిఎఫ్ , ఈఎస్ఐ , ఐడి కార్డులు , ఇవ్వకుండా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కార్మికులు ఇబ్బందులు గురవుతున్నామన్నారు. జిల్లా అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు గోపాల్ రెడ్డి , సురేష్ , కృష్ణ , బిచ్చప్ప , రాములు , తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సంగారెడ్డి
2
శుక్రవారం | 23 ఆగస్టు 2024 | www.navatelangana.com

గవర్నమెంట్ ప్లీడర్ ప్రభుదాన్యంకు ఘన సన్మానం

నవ తెలంగాణ-సంగారెడ్డి



గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన గుల్లి ప్రభుదాన్యంకు గురువారం సహచర న్యాయవాదులు ఘన సన్మానం చేశారు. న్యాయవాది ఎల్. ఉదయ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ప్రవీణ్, సదానందం, సంజీవయ్య, నరసింహ, యాదయ్య, కెప్టెన్ ప్రభాకర్, జీ. నరసింహా, రాజ్ కుమార్, రవి, సాయి శ్రీ, మహేశ్వరి, విజయ దుర్గ, సింధుజ, బాలికా కలిసి , పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఎల్. ఉదయ్ మాట్లాడుతూ గుల్లి ప్రభుదాన్యం న్యాయవాదిగా గత 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా తన వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. గతంలో ప్రభుదాన్యం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా తన సేవలను అందించారన్నారు. ప్రభుత్వం రాబోయే మూడు సంవత్సరాలకు ప్రభుదాన్యమును గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించడం మా అందరికీ సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రభుదాన్యం గవర్నమెంట్ ప్లీడరు గా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్



కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే సేవలు అందిస్తాం సెట్విన్ చైర్మన్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని జె.డి.కన్వెన్షన్‌లో రంజోల్ వాస్తవ్యులు కీ.శే నల్లా వెంకట్రామ్ రెడ్డి తనయుడు నల్లా నరేష్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను పార్లమెంట్ నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల రెడ్డితో కలిసి ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంజాన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రతాప్ రెడ్డి, అబ్దుల్ బాసిట్, మాజీ ఎంపిటిసి సంతు, మధ్య రామ్ రడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి శ్రామితకి బహుమతి అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం



జిల్లాస్థాయిలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ కే కె జూనియర్ కాలేజ్ ఇంటర్ విద్యార్థి కె శ్రామితకి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మొదటి బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 21 మండలాల నుంచి జూనియర్ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌లో ఎన్ ఎస్ కె కె జూనియర్ కళాశాల విద్యార్థినికి బహుమతి రావడం పట్ల ఎన్ ఎస్ కే కే సంస్థల సెక్రటరీ బాబు ఉన్ని, చైర్మన్ తామస్, ప్రిన్సిపల్ సూర్య చారి కళాశాల సిబ్బంది కలిసి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థినికి బహుమతి రావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 21 మండలాల కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా అందులో తమ కాలేజీకి రావడం గర్వకారణంమని ఈ సందర్భంగా వారు విద్యార్థిని అభినందించారు.

విద్యార్థి ఉద్యమ నాయకుడు నరేష్ మృతి

- కేవీపీఎస్, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ సంతాపం

నవతెలంగాణ-జోగిపేట/వట్‌పల్లి



అందులో నియోజకవర్గం పరిధిలోని వట్టిపల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నేత టి నరేష్ అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అందోల్ నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాలుగా విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు నిర్వర్తించారు. గతంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి రంగంలో పనిచేసిన అనుభవం ఉంది. అనంతరం వైఎస్ఆర్ సీపీ విద్యార్థి సంఘంలో కూడా పనిచేశారు. నియోజకవర్గంలో విద్యార్థి నేతగా మంచి పేరు సంపాదించుకున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఆయా పార్టీల నాయకులు, విద్యార్థి యువజన సంఘం నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్యం, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆకుల రాంబాబు, సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కలకత్తాలో జరిగిన సంఘటనపై క్యాండిల్ ర్యాలీ

నవతెలంగాణ-సంగారెడ్డి



కలకత్తా లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అమానుష అత్యాచారం హత్యను ఖండిస్తూ బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం (బి.జె.ఆర్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఐబీ ముందు గల అమరవీరుల స్థూపం వద్ద కొవత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఇటువంటి దురాగతాలు పునరావృతం కాకుండా బాధితురాలికి సత్వర, సరైన న్యాయం జరిగేలా, నిందితులపై కఠినమైన చర్యలు తక్షణం తీసుకోవాలని డిమాండ్ చేసినవారిలో బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం గౌరవ అధ్యక్షులు డప్పుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ మాతంగి చిరంజీవి, అధికార ప్రతినిధి కాశప్పగా ఇంమయ్య, కమిటీ సభ్యులు పొట్టి గళ్ళ మోహన్, మిద్దిదొడ్డి.రాజీవ్, మోహిస్ , శ్రీధర్, రఫిక్, మహమ్మద్, ఖాజా, పాల్గొన్నారు.

చేయి, చేయి కలుపుదాం డ్రగ్ మహమ్మారిని తరిమి కొడదాం

- 24న ఫ్రీడం వాక్

నవతెలంగాణ-సంగారెడ్డి



చేయి, చేయి కలుపుదాం.. డ్రగ్ మహమ్మారిని తరిమి కొడదామని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నుంచి విముక్తి కొరకు నిర్వహిస్తున్న డి-అడిక్షన్ క్యాంపెయిన్‌లో భాగంగా.. జిల్లా పోలీసు శాఖ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ విభాగం, సహారా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 7 గంటలకు కలెక్టరేట్ నుంచి కోర్టు కార్యాలయం వరకు ఫ్రీడం వాక్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. ఈ ఫ్రీడం వాక్‌లో సంగారెడ్డి జిల్లా, పట్టణ ప్రజలు, ఔత్సాహికులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ, జిల్లా పరిపాలన విభాగం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా ప్రజలు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

సమయపాలన పాటించాలి

నవతెలంగాణ -సదాశివపేట



మండలంలోని నందికంది ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి ఎన్.శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించాలని ఎంఈఓ శంకర్ సూచించారు. ప్రాథమిక పాఠశాల నందికందిలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని, పరిశీలించి పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.విద్యార్థుల హాజరు ఆన్ లైన్ లో తొందరగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు గణితంలో చక్కని ప్రదర్శన కనబరచారని ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో డిజిటల్ ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను వివరిస్తున్న తీరు బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, బస్వరాజ్. సిఆర్పిలు ఝాన్సీరాణి,రాజేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించాలి

నవతెలంగాణ-కోహిర్



మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల పాఠశాలను మండల విద్యాధికారి శంకర్ తనిఖీ చేయడం జరిగింది. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్థి పాఠశాలకు శుభ్రంగా వచ్చే విధంగా విద్యార్థులకు సూచించాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోహిర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ఆశాలత, ఉపాధ్యాయులు,సిఆర్పి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ప్రభుత్వ న్యాయవాదిగా భాధ్యతలు స్వీకరించిన ప్రభుదాన్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వ న్యాయవాదిగా గురువారం భాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్రకి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఎంతో నమ్మకంతో నియమించినందుకు పదవికి న్యాయం చేస్తానన్నారు. ప్రభుత్వం తరపున తన వాదనలు జిల్లా కోర్టులో అనుబంధ కోర్టులలో వినిపిస్తానన్నారు. తన శక్తివంచన లేకుండా కేసులు పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని అన్నారు.

బదిలీపై వెళ్తున్న స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్ గౌడ్ సత్కారం

నవతెలంగాణ-సంగారెడ్డి



డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది కరీంనగర్‌కు బదిలీపై వెళ్తున్న స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరిం చారు. టీఎస్ జి వోస్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అలీ, అసోసియేట్ ప్రెసిడెంట్ కొసిని శ్రీకాంత్, జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ చైర్మన్ 6వ వార్డు కౌన్సిలర్ సోహైల్ అలీలు శ్రీనివాస్ గౌడ్‌ను సత్కరించిన వారిలో ఉన్నారు.

రైతన్న ఆశలకు గండి – రుణమాఫీ పేరుతో పెద్ద తొండి

- ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి
- గుమ్మడిదలలో నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి





నవతెలంగాణ-గుమ్మడిదల :

ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీలు చేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు రైతుల ఆత్మహత్యలు తప్పవని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ రుణమాఫీపై రైతు ధర్నా పేరుతో పటాన్చెరువు నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ వివిధ స్థాయిల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రెండు లక్షల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు పర్యాయాల్లో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని విమర్శించారు రుణమాఫీ కానీ రైతుల పక్షాన నియోజకవర్గ స్థాయిలో ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేసేంతవరకు ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు రైతుల ఆత్మహత్యలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన గ్యారంటీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు ముఖ్యంగా తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మూడు పర్యాయల్లో రుణాలు తీసుకున్న వారందరికీ మాఫీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో పూర్తిస్థాయిలో ఒక్కటి కూడా చేయలేదని ఆరోపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేసి నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామంటూ కాంగ్రెస్ డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. వెంటనే పోలీస్ అధికారులు రంగంలోకి దిగి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న వారిని పక్కకు తొలగించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎస్ వెంకట్రామిరెడ్డి, చిమ్ముల నరసింహారెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, గౌరీ శంకర్ గౌడ్, చిమ్ముల దేవేందర్ రెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, అభిశెట్టి రాజశేఖర్, తుపాకుల రాజు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, ఆదర్శ్ రెడ్డి, వెంకటేశం గౌడ్ , బొల్లారం కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి ,మన్నె సతీష్ , శ్రీకాంత్ , రత్నం, మైలారం యాదయ్య, జనార్ధన్, నియోజ కవర్గ స్థాయి కౌన్సిలర్లు మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

నవతెలంగాణ-పుల్కల్



గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే తమ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గాంధీ గ్రామ సేవ కేంద్రం వారన్నారు గురువారం గొంగులూరు గ్రామంలో ఉన్న గాంధీ గ్రామ సేవ కేంద్రంలో విద్యార్థుల చేత ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివిధ రంగులతో ముగ్గులు వేసి గ్రామస్తులకు అర్థమయ్యే రీతిలో గ్రామ పంచాయతీ భవనం. గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లు అలాగే మంచినీటి ట్యాంకులు పశువుల ఆసుపత్రి విధి దీపాలు మురికి కాలువలు సిసి రోడ్లు గ్రామంలో ఉన్న దేవాలయాల చిత్రాలను అలాగే పర్యావరణ పరిరక్షణ ఎలా చేయాలో పాఠశాల విద్యార్థుల చేత ముగ్గులు వేయించి గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారు వివరించారు ఎవరో వచ్చి తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని చూడడం కన్నా గ్రామస్తులు ఇంటికి ఒకరు చొప్పున వారానికి ఒకసారి సమయం కేటాయించి తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తామే పరిష్కరించుకునే విధంగా వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు అప్పుడే తమ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందన్నారు అవునా గ్రామస్తులు సహకరించి తమ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల వ్యవసాయ అధికారి చైతన్య చౌటకూర్ మండల వ్యవసాయ అధికారి ప్రవీణ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ రాంచంద్రారెడ్డి శాస్త్రవేత్తలు పాఠశాల విద్యార్థులు ఆయా గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-జహీరాబాద్



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలసి పాల్గొని మాట్లాడారు. రైతులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ చేయాలని ఉద్యమిస్తున్నాం. చీటింగ్ చేసిన రేవంత్ సర్కార్‌పై ఉద్యమిస్తాం, 14 ఏండ్లు పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించాం. కేసీఆర్ పదేండ్లు అనేక పథకాలు ప్రవేశ పెట్టారు మాయ మాటలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారన్నారు. డిసెంబర్ 9న రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసింద్రు, ఆరు గ్యారెంటీలు అంతా ఉత్తదేనన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. .రూ 49 వేల కోట్లు అయితేనే రైరులందరికి రుణమాఫీ అవుతుందన్నారు.

ఇప్పటివరకు రైతులకు రూ 7 వేల కోట్లు మాఫీ చేశారు.హరీష్ రావు రాజీనామా చేస్తా అంటేనే ఈ మాత్రమైన రుణమాఫీ అయిందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. రుణమాఫీ జరగకపోయిన కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేస్తున్నారు. ఒక్క సారి గ్రామాల్లోకి వచ్చి చూడండి నేటికి రైతు బంధు పడలేదన్నారు. రైతులు రోడ్డెక్కి శాపనార్ధాలు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం ,మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయకుమార్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్ న్యాల్‌కల్ మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, రవీందర్‌లు, పిఏసీఎస్ చైర్మన్ మచెందర్, మాజి మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహిఉద్దిన్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మాజి న్యాల్కల్, ఝరాసంగం, మొగుడంపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, బొగ్గుల సంగమేశ్వర్, నారాయణ, కేతకీ సంగమేశ్వర మాజీ చైర్మన్‌లు వెంకటేశం ,నర్సింహ గౌడ్,మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ,, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల నడ్డి విరిచి, మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



రైతుల నడ్డి విరిచి, మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను నట్టేట ముంచే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేసి పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీపై మంత్రులకే క్లారిటీ లేదన్నారు. ఒక మంత్రి ఒకలాగా, ఇంకో మంత్రి ఇంకో విధంగా పూటకో మాట రోజుకో తీరుగా మాట్లాడుతున్నారన్నారు. అర్హులైన రైతుల్లో పావు శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదన్నారు. రుణమాఫీ చేస్తానని దేవులపై ఓట్లు వేసి అమలు చేయకుండా రేవంత్ రెడ్డి దైవ ద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, హకీం, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసిలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, పాండు, ప్రభాకర్ శ్రీనివాస్ రెడ్డి, రషీద్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, మ్యాకం విటల్ ఆంజనేయులు ,పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు నర్సింలు, వీరేశం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు రుణమాఫీ పెద్ద మోసం

- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కి కొత్తేమి కాదని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద వివిధ మండలాలు పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారన్నారు. పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు,అదే తరహాలో రుణమాఫీ కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసిలు నరసింహారెడ్డి, ఆంజనేయులు సేట్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, రాజా మాజీ ఎంపీపీలు జంగం శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ లు విటల్, ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విఠల్ రావు పటేల్, రాంసింగ్, పండరి, నారాయణఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

కస్తూర్బా గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు





నవతెలంగాణ-కంది

మండలంలోని కాశీపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు టీచర్లు పాఠాలు ఎలా బోధిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధనలో నూతన పద్ధతుల అవలంబించాలని, బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారని, బోధన ఉపకరణాలను బోధనలో ఉపయోగించడం వల్ల విద్యార్థి తను చదువుకున్న అంశాన్ని దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలలోని విషయాలను విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతిగదులను పరిశీలించారు. డిజిటల్ బోధన వల్ల విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు నేర్చుకుం టారన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని , సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తగిన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

- జోగిపేట ధర్నాలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట వ్యవసాయ శాఖ ప్రక్కన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసిందని ఆయన అన్నారు. రుణమాఫీకి అనేక కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. చాలామందికి రుణమాఫీ కాలేదని ఆయన స్పష్టం చేశారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తుందన్నారు. అనంతరం మండల ఏవో శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, నారాయణ, లింగాగౌడ్, రామా గౌడ్, విజయ్ కుమార్, శివకుమార్, వీరారెడ్డి, డిబి నాగభూషణం, వీరప్ప, చాపల వెంకటేశం, బిర్లా శంకర్, మొగులయ్య, నాయి కోటి అశోక్, రాజు, దుర్గారెడ్డి, నర్సింలు, విజయ్, శంకరయ్య, ఖాజా పాషా, పరిపూర్ణ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు వినతి పత్రం అందించిన మాజీ మంత్రి చంద్రశేఖర్

నవతెలంగాణ-జహీరాబాద్



వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసినట్లు మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సిఎంకు అందించామన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద కులమైన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వర్గీకరణ 30 ఏళ్ల పోరాటం అని నాటికి నేటికి జనాభా పెరిగిందని జనాభా దృష్ట్యా 12 శాతం మాదిగలు ఉన్నారని దానికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పెరిగిన జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎక్కువగా రిజర్వేషన్లు అందకుండా నష్టపోతుంది. మాదిగలేనని తెలిపారు. మాదిగలకు సమన్యాయం చేయాల్సిందిగా కోరారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ వాటా కల్పిస్తే మాదిగల అభివృద్ధికి, అభ్యున్నతికి తోడ్పడిన వారవుతారని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కళాకారులను కాపాడుకుందాం కళలను బ్రతికించుకుందాం

నవతెలంగాణ-గుమ్మడిదల



కళాకారులను కాపాడుకుందాం, కలలను బ్రతికించుకుందాం అంటూ గురువారం జాతీయ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలో జన చైతన్య కళా సంస్థ అధ్యక్షులు ముద్దంగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కలలను నమ్ముకొని జీవన మనుగడను కొనసాగించుకుంటున్నప్పటికీ వివిధ రంగాల వారు సొంత జిల్లా కళాకారులను ప్రోత్సహించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై సొంత జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలైనా జిల్లా కళాకారులకే పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాన కోకిల అవార్డు గ్రహీత సుష్మిత, పుల్లెర రమేష్, ఎర్రవల్లి రవి, సురేష్, మ్యాదరి లక్ష్మణ్, శ్రీకాంత్, సందీప్, మరిగాని యాదగిరి, తదితర కళాకారుల బృందం పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- కల్హేర్



కల్హేర్ మండలంలోని మీరాన్ పేట్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ శివరాంపల్లి లక్ష్మీ భూమయ్య కుమారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా యువ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వీరాభిమాని రాజు ముదిరాజ్ వివాహం గురువారం మండల కేంద్రమైన నిజాంపేట కూడలిలోని ఎన్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సై నారాయణ,తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ సర్పంచ్ లు గోపాల్ రెడ్డి, నవాబ్ పటేల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఒక భూమయ్య, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్. నవాబ్ పటేల్. ప్రముఖ రిపోర్టర్ ప్రవీణ్.నాయకులు నారాయణరెడ్డి, సాయి గోండ, యువ నాయకులు నాందేవ్,ప్రశాంత్ సాగర్, ప్రమోద్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్, కుద్దూస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్



పలు వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు.. గురువారం జహీరాబాద్ పట్టణంలోని యస్.వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కోహిర్ మండలం కవేలి గ్రామం ఆర్.నాగరాజ్ కుమారై వివాహనికి,.న్యాల్ కల్ మండలం ముంగి గ్రామం ఆది లక్ష్మీ మందిరంలో జరిగిన హద్నూర్ గ్రామం హెచ్.శశి కళ హనుమ ంతుల కుమారుని వివాహ నికి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, షాహీద్ పటేల్, రాజ్ కుమార్, విఠల్, చెంగల్ జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం నందిగామ గుడ్ షెఫర్డ్ స్కూల్లో డీఇఓ,ఎంఈఓలు జ్యోతి ప్రజ్వలన కావించి పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, యోగాసనాలు తదితర ఆటల పోటీలను ప్రారంభించారు. డీఈవో, ఎంఈఓ, ఎస్సై హెడ్మాస్టర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఇఓ రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిగా నిజాంపేట మండలం నుంచి ఆటల పోటీలను నిర్వహిస్తున్నమన్నారు. మండల స్థాయిలలో గెలిచిన వారిని జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తామని జిల్లా స్థాయిలో గెలిచిన వారిని రాష్ట్రస్థాయిలో ఎంపిక చేస్తామన్నారు. గెలుపొందిన వారికి మెమోంటోలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీలకంఠం, నిజాంపేట హెడ్మాస్టర్ జ్ఞానమాల, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, వందన జ్యోతి, రవీందర్, పీఇటి రమేష్, లింగం, ప్రవీణ్, శ్రీనివాస్, మండల్ నోడల్ సాంగనీ యాదగిరి, మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, స్టీఫెన్, పాల్గొన్నారు.

రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రుణమాఫీ కానీ రైతుల నుంచి పెద్ద శంకరంపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. రుణమాఫీ కానీ రైతులు వారి ఆధార్ కార్డు పట్టా పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పాసుబుక్, దరఖాస్తు ఫారం నింపి, అన్ని జిరాక్సు ప్రతులు వీటికి జత చేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత, అఖిల్త ఉసెన్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం

- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప



నవతెలంగాణ-టేక్మాల్

రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని టేక్మాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్-బోడ్మట్ పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భక్తుల వీరప్ప మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయికోటి. భాస్కర్, కమ్మరి సిద్దయ్య, మల్లేశం, ధనంజయ, బన్ను, గోవింద చారి, యాదయ్య, సాయిలు, మల్లేశం, సుధాకర్, నారాయణ, ప్రభు నాయక్, సంతోష్, దుర్గయ్య, రాజేందర్, రమేష్ నాయక్, వసంత్, సురేందర్ రెడ్డి, మోహన్, శ్రీశైలం, కిషన్, సత్యం, మహేందర్, అనిల్, హనుమా గౌడ్, బాలకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ వెంటనే చేయాలని గురువారం పెద్దశంకరంపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేట ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు రైతు భరోసా డబ్బులను కూడా వారి ఖాతాలలో వెంటనే ప్రభుత్వం జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ నాయకులు, బోండ్ల దత్తు, సురేష్ గౌడ్, యాకూబ్ శంకర్ గౌడ్, నర్సింలు విజయరావు, దుర్గేష్, సతీష్ , శ్రీనివాస్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు

- పరిష్కారం కోసం పోరాటం చేస్తాం
- పిఆర్టియు మండల అధ్యక్షులు అమిరద్దీన్



నవతెలంగాణ-టేక్మాల్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని మండల టీఆర్టి అధ్యక్షులు అభివృద్ధి గురువారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. 1,12 జీవోలు సవరింపజేసి, ప్రభుత్వాన్ని ఒప్పించి 5,600 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయించి పదోన్నతులు ఇప్పిస్త పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు.


వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండలం పరి ధిలోని చలిమెడ ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో గురువారం రమావత్ పత్యా నాయక్ బుజ్జిల కుమార్తె గంగోత్రి వివాహానికి డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో నిరుపేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నానని తెలిపారు. నిరుపేద కుటుంబాలు ఎవరికైనా ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తానని ఆయన తెలిపారు. కుల, మతాలకు, అతీతంగా అసలైన పేదలకు తన వంతు సహాయం ఎల్లవేళలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్, నగేష్, వికాస్ ,గోపాల్, గేమ్ సింగ్, నరేష్, జైల్ సింగ్, బాబు, కిషన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని కే. వెంకటాపూర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో కుక్కుదు స్వామి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంటారెడ్డి, తిరుపతిరెడ్డి, గురువారం మృతుని కుటుంబాన్ని పరా మర్శించి, మృతుని కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దయాకర్, రాజు సెట్, ధర్మారెడ్డి, కొండల్ రెడ్డి, సిద్ధ రాములు మామిళ్ల బిక్షపతి, కుక్కుదు నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ జమీర్ బాబా ఆకస్మిక మృతి

- జుమ్మ నమాజ్‌లో అంత్యక్రియలు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామ శివారులో అమ్మాజాన్, నాయబ్ రసూల్ దర్గాహ్ వ్యవస్థాపకులు, దార్గా హ్‌లో ప్రార్థనల నిర్వా హకులు ముహమ్మద్ సయ్యద్ జమీర్ షాహ్ ఖాద్రి చిష్టీ బాబా (అమ్మాజాన్) గురువారం మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణంపై పలువురు మత పెద్దలు, భక్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మానవాళికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయనతో ప్రార్థనలు జరిపించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే వారని, ఎందరికో ఆయన ప్రార్థనల వల్ల సమస్యలు, రోగాలు తీరి పోయాయని, ఆయన మరణం జీర్ణించుకోలేక పోతున్నామని భక్తులు విలపిస్తున్నారు. బాబా అంత్యక్రియలను శుక్రవారం జుమ్మా నమాజ్‌లో ఆయన స్థాపించిన దర్గాహ్ ఆవరణలో చేస్తామని, దూర ప్రాంతాల నుంచి ఆయన అంతక్రియలలో పాల్గొనే వారు ఈ విషయాన్ని గమనించాలని సంబంధీకులు తెలిపారు.

చిట్టోజి పల్లి గ్రామ రైతులకు న్యాయం చేయాలి

- భూమిలేని పేదలకు భూమిని పంపిణీ చేయాలి
- సీపీఐ(ఎం) పాదయాత్ర సందర్భంగా ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 266/1 భూమిని రెవెన్యూ స్వాధీనంలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని, భూమిలేని పేదలకు మిగులు భూమి పంచాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. చేగుంట మండలంలోని చిట్టోజి పల్లి గ్రామం నుంచి తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తూప్రాన్ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏం మల్లేశం మాట్లాడుతూ చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 266/1 గల మొత్తం భూమిని రెవెన్యూ భూమిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, భూమిలేని పేదలకు, రైతులకు పంచాలన్నారు. ఈ సర్వే నెంబర్‌లో మొత్తం 755 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమి 1954-1955 కస్ర పహాని ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డులోకి వచ్చిందన్నారు. ఈ భూమిని కొందరు నాటి దొరలు గోల్కొండ వెంకట కిషన్ రావు దేశ్ము ఖ్ పేరు మీద రికార్డులోకి వచ్చిందన్నారు. 1960-1972 వరకు వెంకట కిషన్ రావు దేశ్ముక్ కొంతమంది రైతులకు భూమిని అమ్మి సాధాబైనామ రశీదులు ఇచ్చారన్నారు. అనంతరం సీలింగ్ చట్టం ద్వారా 1974లో మరికొంతమంది రైతులకు 278 ఎకరాలకు పట్టాలు ఇచ్చి భూ పంపిణీ చేశారు. అనంతరం 1993లో భూదాన యజ్ఞ బోర్డు ద్వారా 80 ఎకరాల భూమిని పట్టాలు ఇచ్చి పేదలకు పంపిణీ చేశారన్నారు. అనంతరం 2004లో భూదాన యజ్ఞ బోర్డు ద్వారా 32 ఎకరాలు పట్టాలు ఇచ్చి పంపిణీ చేశారు. అనంతరం 25. 10. 2017 సంవత్సర కాలంలో గోల్కొండ బద్రీనారాయణ దేశముఖ్ , కుర్మా కోటగిరి మానయ్యలు చిట్టోజి పల్లి , సర్వేనెంబర్ 266/1లోనే మూడు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినప్పటికీ, పట్టా పాస్ పుస్తకం ఇప్పటికీ ఇంకా రాలేదన్నారు. రైతులు,పేదలు ఎన్నిసార్లు ఈ భూమిపై సర్టిఫికెట్లు పొందినా, వారికి గత ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చింది తప్ప, భూ ప్రక్షాళన చేసి అందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని రెవెన్యూ అధికారులు ఆశలు కల్పించి, తీరా కొత్త పాస్ పుస్తకాలు కొంతమందికే ఇచ్చి, మిగతా వారికి ఇవ్వకుండా ఆపారన్నారు. ఈ భూమిపై కన్నేసిన కొంతమంది పెద్దలు ఈ భూమిని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ భూమిపై హైకోర్టులో కబ్జాదారులు వేసిన కేసుపై నాటి ఉమ్మడి జిల్లా జాయింట్ కలెక్టర్ శరత్ జవాబు ఇచ్చారన్నారు. ఆ కేసు పెండింగ్లో ఉందన్నారు. ఒకవైపు హైకోర్టులో పెండింగ్లో ఉండగా మరోవైపు దేవాదాయ శాఖ వారు భూమిని వెంకటేశ్వర దేవాలయం పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామని, రైతుల అభ్యంతరాలు తెలపాలని నోటీసులు ఇచ్చారు. 266/1 సర్వే నంబరు గల మొత్తం



భూమి రెవెన్యూ భూమిగా ఉందన్నారు. కావున ఇట్టి భూమి సమస్య పరిష్కారంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని జూలై 22వ తేదిన ప్రజావాణిలో దరఖాస్తు కూడా చేశామన్నారు. కావున సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్డిఓ, సమస్యను పరిష్కారం అయ్యే విధంగా జోక్యం చేసుకోవాలని సీపీఐ(ఎం) తూప్రాన్ ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేనెంబర్ 266/1లో గల మొత్తం భూమిని రెవెన్యూ భూమిగా స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్మ, మాజీ అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, జిల్లా అధ్యక్షులు దేవయ్య, భూ పోరాట కమిటీ కన్వీనర్ కోటగిరి మల్లేశం, నాయకులు శ్రీనివాస్, రాజు, పరశురాములు, ఎల్లం, స్వామి, నాయకులు ఏ మహేందర్ రెడ్డి, కురుమ మల్లేశం, ప్రవీణ్, చిట్టోజిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్







గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు విద్యార్థులు చినతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. 5 నుంచి 9వ తరగతి వరకు ఇక్కడ బాలికలకు విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పక విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

తెలంగాణ పర్యాటక ప్రకృతి శిబిరాలు అద్భుత ప్రతిభా పాటవాలు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జట్టులో భాగమై సుదీర్ఘంగా మెదక్ జిల్లా అటవీ సంపద గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ పర్యావరణ, పర్యాటక కార్యకలాపాలు, ప్రకృతి శిబిరాలు. అద్భుత ప్రతిభా పాటవాలు నేర్పిస్తాయి అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. యునైటెడ్ స్టేట్స్ నుంచి ఒక ప్రతినిధి బృందం మిస్టర్ పాల్ గ్రోవ్, క్లర్క్, సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ కొనియాడారు. గురువారం మెదక్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి నర్సాపూర్, పోచారం, మెదక్ అడవులను, పరిశీలన చేసి, డైగ్రో ఫారెస్ట్రీ, ఫారెస్ట్ యాక్టివిటీస్, ప్లాంటేషన్ యాక్టివిటీస్, టూరిజం యాక్టివిటీస్ సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పర్యావరణ, పర్యాటక, అడవి తోటల కార్యకలాపాలు ప్రకృతి సంపద అద్భుత ప్రతిభను చూపిస్తాయని, ప్రకృతి సంపద సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకులను ఆకర్షిస్తాయని కొనియాడారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ అర్థం చేసుకోవడానికి యావరణ, పర్యాటక కార్యకలాపాలు ప్రకృతి శిబిరాలు. అడవులు, అడవి గురించి అటవీ అగ్ని వంటి నిర్వహణ కార్యకలాపాలు గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్-తెలంగాణ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కమిటీ సభ్యులు సమావేశమై మెదక్ జిల్లా క్షేత్రస్థాయిలో అటవీ కార్యకలాపాలు, ప్లాంటేషన్ టూరిజం అన్ని అంశాలలో ప్రథమంగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల పునరుద్ధరణ అగ్ని ప్రమాదాల నిరోధించడం అడవులను పెంచడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అటవీ వనరులు ప్రధానోపాత్ర పోషిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపయోగపడుతున్నాయని వివరించారు. ఈ పర్యటనలో పాల్ రాడెమాకర్, రాష్ట్రం, డిపార్ట్మెంట్ సెనేట్ మార్క్, డైరెక్టర్ జనరల్ డెవలప్‌మెంట్ కార్యాలయం, యుఎస్ఎఐడి ఇండియా, వర్గీస్ పాల్, సి.శర్వణన్, చీఫ్ కన్జర్వేటర్, డిప్యూటీ డైరెక్టర్, జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ ఇండియా ఫారెస్ట్-ప్లస్ బృందం డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్, ఆశిష్ రాజ్, పార్టీ డిప్యూటీ చీఫ్ గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్-తెలంగాణ, డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ పథకం క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ మొబైల్ యాప్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ విద్యుత్ కాలనీలో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ మొబైల్ యాప్ పనితీరును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రాసెస్‌లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన మొబైల్ యాప్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు దరఖాస్తులు ప్రాసెస్ చేసే విధానం ప్రభుత్వ నిర్దేశించిన మూడు నెలల గడువులోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీఎల్పిఓలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం అవగాహన చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, డీఎల్‌పీఓలు, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు

- బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుందని బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసే విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకిచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అమలు కానీ హామిలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్, లింగ రెడ్డి, కండెల సాయిలు, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి, కృష్ణారెడ్డి, విశ్వం, రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, చంద్రకళ, మెదక్ శంకరంపేట్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మెన్ బాల గౌడ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె. జితేందర్ గౌడ్, పీఎసీఎస్ చైర్మెన్ చంద్రం, నాయకులు చింతల నర్సింలు, ప్రభు రెడ్డి, సంగ శ్రీకాంత్, సాప సాయిలు, ముకుందం, పాపయ్య రుక్మాచారి, అర్జున్, ఫాజిల్, సాయ గౌడ్, కృష్ణ గౌడ్, సాయిలు, కిరణ్ అర్జున్, చందు పాషా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి
- తూప్రాన్ మండల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి
- కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించిన
- ఎస్ఎఫ్ఐ విద్యార్థులు
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్



నవతెలంగాణ-తూప్రాన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి గ్రామానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జగన్ ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణ ప్రాంతంలో పలు కళాశాల విద్యార్థులతో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఈ విషయమై సంతోష్ మాట్లాడుతూ తూప్రాన్‌లో చదువుతున్నటువంటి కళాశాల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు గ్రామాలకు వెళ్లడం లేదని కళాశాల సమయం 9 గంటలకు ఉంటే 12 గంటలకు వెళున్నారని దీని ద్వారా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా డిపో మేనేజర్ చూడాలన్నారు. అలాగే గత ఆరేళ్ళ నుంచి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదనీ తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని అన్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయని కానీ 2019 నుంచి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022-2100.43 కోట్లు, 2022-2023-2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుంచి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు, వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదు. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలి. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25శాతం చెల్లించాలి, అకడమిక్ ఇయర్ మధ్యలో 50శాతం, మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాలి. ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదు. విద్యార్థి దరఖాస్తు చేసుకోని తన కోర్సు ముగిసే వరకు కూడా ఫీజులు విడుదల చేయడం లేదు, ఫలితంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివే పరిస్థితి లేకుండా పోతుంది. రాష్ట్రంలో అత్యధికంగా బీ.సీ. విద్యార్థులకు ఎక్కువ ఫీజులు బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది. డబ్బులు చెల్లించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ కళశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారు. అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి చేపడతామనీ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కార్తీక్ జిల్లా నాయకులు జగన్, ప్రవీణ్ మండల అధ్యక్షుడు అంజి నాయకులు రమేష్, వర్ధన్, ప్రవీణ్, కిరణ్, ఆకాష్, రమేష్, ప్రసాద్, హేమంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ప్రజల పత్రిక



- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

కొన్ని విలువలతో కూడిన నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షం నిలిచి ముందుకు సాగుతుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఇంటిలో మాట్లాడుతూ గత 43 ఏళ్లుగా ప్రజాశక్తి, నవతెలంగాణ దినపత్రికలు ప్రజల పక్షాన నిలబడి సామాజిక, ఆర్థిక అంశాలపై ప్రత్యేక కథనాలు అందిస్తూ ప్రజల మన్నలు పొందుతున్నాయి. స్వయ ప్రయోజనాలు కోసం కాకుండా ప్రజాప్రయోజనాలు కోసం పోరాటం చేస్తున్న నవతెలంగాణ దినపత్రిక నవవసంతాలు పూర్తిచేసుకుని దశాబ్దాలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఆ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయులు సిబ్బంది నిరంతరం శ్రమించి ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. కమ్యూనిస్టు భావాల పత్రిక అయిన అన్ని సామాజిక వర్గాల ప్రజల సమస్యలను లోతుగా పరిశీలించి అధ్యాయం చేసి వార్తా కథనాలు అందిస్తున్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న పనితీరును ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తుందన్నారు. మంచి నడవడితో పత్రిక ముందుకు వెళుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

పేదల పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-గజ్వేల్

గత తొమ్మిది ఏళ్లుగా పేదల పత్రికగా నవతెలంగాణ ముద్రపడిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. గురువారం ఆయన ఇంటిలో నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందిన పత్రికగా ముందుకు వెళుతుందన్నారు. క్షణాల్లో ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టి ముందు పెడుతుందన్నారు. వాటిని పరిష్కరించే వరకు నవతెలంగాణ తన కర్తవ్యంతో ముందుకు వెళుతుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సామాజిక అంశాలతో మంచి కథనాలు అందిస్తుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేస్తుందన్నారు. కొన్ని విలువలతో కూడిన పత్రికగా ముందుకు వెళుతుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక అభివృద్ధిలో పాత్రికేయులు తమ పాత్రను పరిపుష్టిగా పోషిస్తున్నారన్నారు. దినపత్రిక మునుముందు మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

జర్నలిస్టు పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం

- మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

జర్నలిస్టు ఆకుల శ్రీనివాస్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడాన్ని, అర్ధరాత్రి వారి ఇంట్లోకి పోలీస్‌లు చొరబడే యత్నం చేయడం పై తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి కాంగ్రెస్ గుండాలతో కలిసి ఇంట్లోకి చొరబడెందుకు ప్రయత్నం చేసి, వృద్ధురాలైన తల్లి, వారి కుటుంబాన్ని , పిల్లలను భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. సిద్దిపేటలో రౌడీయిజానికి, గుండాయిజానికి చోటు లేదని, కానీ కాంగ్రెస్ నాయకులు, పోలీసులు ఈ కొత్త సంస్కృతిని ప్రోత్సహించడం అత్యంత బాధాకరమని అన్నారు. సిద్దిపేట అంటేనే శాంతికి, ప్రేమకు చిహ్నంగా ఉన్న నేల అని, ఈ రోజు కాంగ్రెస్ గుండాలు హింసను ప్రేరేపించడం బాధాకరమని అన్నారు. శ్రీనివాస్ రెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి అక్రమ చర్యలకు మరోసారి పాల్పడితే, ప్రభుత్వం, పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురుస్కర్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

- మహిళా, శిశు, వికలాంగ, వృద్ధులు శాఖ జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్ శారద

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం గురువారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం 6 నుంచి 18 ఏళ్లలోపు బాల బాలికలు అర్హులు (2024 జూలై 31కి 18 ఏళ్ళు నిండి ఉండాలి) అన్నారు. సాంస్కృతిక కలలు, క్రీడలు, సమాజ సేవ, పాండిత్యం, సాహసరంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలలు సంబంధిత సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో దరఖాస్తు చేసుకోగలరు. ఈ దరఖాస్తులు కేవలం ఆన్లైన్లో మాత్రమే స్వీకరించబడతాయి. ఎంపికైన బాలలకు డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివాస్ పురస్కరించుకొని ఈ అవార్డులను అందజేయడం జరుగుతుంది. దరఖాస్తు దారులు వెబ్ సైట్ లో 2024 డిసెంబర్ 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సిహెచ్.శారద ప్రకటనలో వెల్లడించారు.

జనాభా నిష్పత్తి ప్రకారమే మా వాటా అడుగుతున్నాం

- ఎమ్మార్పీఎస్ నేత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ వర్గీకరణ పై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేస్తే, వారి పోరాటం న్యాయమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, జనాభా నిష్పత్తి ప్రకారమే మా వాటా అడుగుతున్నామని ఎమ్మార్పీఎస్ నేత లింగంపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు దాదాపు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ వర్గీకరణ అనేది ఎవరి హక్కులను, రిజర్వేషన్లను తీసివేసేది కాదని, తమకు రావాల్సిన న్యాయమైన వాటాను మాత్రమే తాము కోరుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్ మాదిగ, సీనియర్ నేత మల్లిగారి యాదగిరి, స్రామాట్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీ కొట్టిన లారీ

- ఇద్దరికి గాయాలు





నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి శివారులో రాజీవ్ రహదారి పై గురు వారం కారును లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ... కరీంనగర్ జిల్లా చొప్పదండి గ్రామానికి చెందిన శ్రీధర్ (28),కు స్వప్న (25) ఇద్దరు భార్యాభర్తలు కారులో హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో తిమ్మారెడ్డి పల్లి హోటల్స్ వద్దకు రాగానే సిద్దిపేట వైపు వెళ్తున్న లారీ యూ టర్న్ తీసుకొని కారును బలంగా ఢీ కొట్టింది. దాంతో కారులో ఉన్న శ్రీధర్, స్వప్న లకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమిక చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరు హైదరాబాద్‌లో ఒక ప్రయివేట్ కంపెనీలో పని చేస్తున్నారు.

ఓటరు నమోదు, తప్పుల సవరణ పై బీఎల్ఓలకు శిక్షణ



నవతెలంగాణ-దుబ్బాక

నూతన ఓటరు నమోదు, ఓటర్ లిస్టులో పేరు, చిరునామా తప్పుగా నమోదైనచో వాటి సవరణ, చనిపోయిన వారి పేరు తొలగింపు వంటి పలు అంశాల పై గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో బూతు లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లకుశిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి మండల తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి హాజరై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చీఫ్ ఎలెక్ట్రో ఆఫీసర్ ఆదేశాల మేరకు బీఎల్ఓలకు అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బీఎల్‌వోలు వారి గ్రామాల్లోని బూతుల వారీగా డోర్ టు డోర్ వెళ్లి ఓటర్ల నమోదు, ఇతర వివరాలను నమోదు చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఆర్ఐలు నరసింహారెడ్డి, నరేందర్, ఏసీఎల్ఎంటీ ఉమాశంకర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-నంగునూరు

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లలను పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి.ఆసీఫ్ తెలిపారు. గురువారం ఉదయం రాజగోపాల్ పేట ఎస్ఐ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నంగునూరు మండలం కేంద్రంలో నంగునూరు గ్రామానికి చెందిన కోల ప్రభాకర్ గౌడ్, బద్దుల యాదగిరి అను ఇద్దరు వారి రెండు ట్రాక్టర్లలో ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా నంగునూరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారు. నంగునూరు శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సుమోటో కేసు నమోదు చేశామని చెప్పారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన దీక్ష





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం తెలంగాణ రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని రైతులతో కలిసి బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు నిరసన ధర్నా దీక్ష నిర్వహించారు. ఫ్లే కార్డ్ లు చేతబట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తహసీల్దార్ జి.సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డికి రైతుల ఆందోళనలు కనపడతలేవా..!
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర ప్రగల్బాలు మానాలి
- గౌరవెల్లి రిజర్వాయర్‌లో నీళ్లు నింపాలి
- హుస్నాబాద్‌లో నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతులు రుణమాఫీ కాలేదని నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే రుణమాఫీ చేశామని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అనడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా అని ప్రశ్నించారు. హుస్నాబాద్ ప్రాంత రైతుల కోసం గౌరవెల్లి రిజర్వాయర్‌లో నీళ్లు నింపాలన్నారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకుల్లో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక బోగస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను విస్మరించిన మంత్రి పొన్నం నిత్యం ఉత్తర ప్రగల్బాలు పలుకుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్‌పార్టీ నేతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర సర్కారు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రైతు రుణమాఫీని చేయాలని రుణమాఫీ పై మంత్రులు తలో మాట మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి విమర్శించారు. రుణమాఫీ పేరిట రైతుల్ని మోసం చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ సర్కారు రైతు రుణమాఫీని సరిగా అమలు చేయడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన కుర్ర బాబు అనే వికలాంగ రైతు పేరిట రూ.1.2లక్షల క్రాప్ లోన్ ఉందని 3 విడతల్లోనూ తనకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులు తలో మాట చెబుతూ రుణమాఫీ చేయకుండా రైతును తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అమలు కాని హామీల పేరిట తెలంగాణ ప్రజల్ని రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని మండిపడ్డారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పి.. ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పీఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల స్వామి, దివిటి కనకయ్య, తిమ్మాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ఆర్.మాధవి, బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిధులన్నీ నీళ్లలో పోసినట్లు

- కర్మకాండలు, జల్సాలకు నిలయమైన చెరువు
- టూరిజం స్పాట్‌లో పని చేయని వస్తువులు





నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో టూరిజం స్పాట్ గా పాండవుల చెరువును ఏర్పాటుకు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసి తూతూ మంత్రంగా పూర్తి చేశారు. పనికిరాని పడవలు, ఊడిపోయిన రైలు బండి, నేలకొరిగిన కుర్చీలు, బురద రోడ్డుతో నిత్యం దర్శనమిస్తున్న పాండవుల చెరువు ఇప్పుడు కర్మకాండలకు, యువతి, యువకులకు జల్సా కేంద్రంగా మారింది. నిధులు కేటాయించి నామమాత్రంగా పనులు చేసిన గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు. పనులు నాణ్యతగా చేయలేకపోయారు. పేరుకే టూరిజం స్పాట్‌గా చెప్పి స్థానిక ప్రజలను పెద్ద ఎత్తున మోసం చేశారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్యమైన ప్రజాప్రతినిధులు కనీసం పర్యవేక్షణ చేయలేకపోయారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ పాండవుల చెరువును అద్భుతంగా తీర్చిదిద్దాలని ఇరిగేషన్ అధికారులకు, అప్పుడున్న ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు ఆదేశాలు ఇచ్చిన కేవలం టూరిజం స్పాట్ మూడు నాళ్ళ ముచ్చటగా మారింది. ఎక్కడ చూసినా పగిలిపోయిన రోడ్లు, బురద రోడ్డు దర్శనమిస్తున్నాయి. పట్టుమని కొన్ని ఏళ్ల కూడా ప్రజలు టూరిజం స్పాట్‌గా చూడలేకపోయారు. ఇరిగేషన్ అధికారులు నామమాత్రం పనులు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు ఉన్నాయి. పైన పటారం లోన లొటారం అన్నట్టు అడిగేవాడు లేరని ఇష్టానుసారంగా నాణ్యత లేని పనులు చేసి నాలుగు నెలలు కూడా టూరిజం స్పాట్గా పాండవుల చెరువు వెలుగలేకపోయింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి పర్యవేక్షణ చేసి ఆదేశాలు ఇచ్చిన సంబంధిత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు తుంగలో తొక్కారు. ఇప్పుడు సారా సీసాలు, యువతి యువకుల జల్సాల ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. మరో పక్క కర్మకాండలు చెరువు చుట్టూ జరుగుతుండగా సమీప ప్రజలు చెరువులోకే కాల కృత్యాలు తీర్చుకుంటున్నారు. మద్యం ప్రియులకు నిలయంగా మారినట్లు అక్కడున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇవి టూరిజం శాఖ అధికారులకు నిర్వాకులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. అడుగడుగునా మద్యం సీసాలు బాటిల్స్ తంసప్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. పూర్తిగా టూరిజం శాఖ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. చెరువు చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి, రైలు బండి, మ్యూజిక్ టేబుల్, బోటింగ్ తుప్పు పట్టి పోతున్నాయి. టూరిజం స్పాట్ ఉందని టిక్కెట్లు తీసుకొని లోపలికి వెళ్ళిపోతున్నారు. పాండుర చెరువు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుంది. ఆదివారం సెలవు రోజుల్లో చిన్నపిల్లలు, కుటుంబ సభ్యులతో కాస్త కాలక్షేపం చేద్దామని ప్రయత్నం చేసిన అక్కడ సౌకర్యాలు పూర్తిగా లేకపోయాయి. వర్షాకాలం మూలంగా చెరువు కట్టమీద పూర్తిగా బుర దగా మారింది. ముఖద్వారం నుంచి చెరువు వద్దకు వెళ్లే మార్గంలో టైల్స్ మొత్తం లేచిపోయి ఉన్నాయి. చెరువు కట్టమీద పూర్తిగా సామాగ్రి దెబ్బతిన్నది. టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దేందుకు ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయిస్తే కొంత మెరుగుపడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఇప్పటికైనా టూరిజం శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి చెరువును శుభ్రం చేయించాలని కర్మకాండలకు దూరంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం చేసేది పీఆర్టీయూ

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండలంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి, రాత్లావత్ బొద్దు ఆధ్వర్యంలో నిర్వహించిన పీఆర్టీయూ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 54 ఏళ్లుగా ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్టీయూ సంఘం మాత్రమేనని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సమస్యలన్నీ పీఆర్టీయూతోనే పరిష్కారమవుతాయని అన్నారు. జగదేవ్‌పూర్ మండలంలో వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ, బాలికల పాఠశాల మొదలగు పాఠశాలలో సభ్యత్వ సేకరణలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. త్వరలోనే ఉపాధ్యాయులకు మూడు డీఏలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని, మెరుగైన పీఆర్సీ కోసం పీఆర్టీయూ సంఘం ప్రాతినిధ్యం వహించింది అని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5600 ప్రధానోపాధ్యాయుల పోస్టులు కొత్తవి మంజూరు చేసి పదివేల పోస్టులకు మొత్తం పెంచి జీవోలు11, 12లను సవరింప జేయించి బీఎడ్ అర్హత కలిగిన వారు కూడా పీఎస్‌హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందుటకు ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగంలో మోడల్ పాఠశాలలను మెర్జ్ చేయాలని, మోడల్ స్కూల్, గురుకులాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరికీ త్వరలోనే హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని తెలిపారు. కేజీబీవీ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నిటిపై ముఖ్యమంత్రికి తెలియ చేశామని, సెలవుల విషయం మరికొన్ని నిబంధనలు సవరింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, మండల కార్యవర్గ సభ్యులు మోతిరామ్, నగేష్, నరేందర్ రెడ్డి,రవీందర్ నాయక్, భగవాన్ రెడ్డి, నాగార్జున్ సాగర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు జ్యోతి రెడ్డి పాల్గొన్నారు.

వరి ఏస్తే ఉరి అన్న ద్రోహులు ధర్నా చేయడం సిగ్గుచేటు

- మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తె ఉరి అన్న ద్రోహులు(బీఆర్ఎస్ నాయకులూ)ధర్నా చేయడం సిగ్గుచేటని, రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నరని, మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్ మండిపడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోకుండా,అధికారం పోగానే రైతుల పేరుతో ధర్నాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. 2014 ఏడాదిలో బీఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో రూ.లక్షరుణమాఫీ అని చెప్పి ,10ఏళ్ల కాలయాపన చేసి కనీసం మిత్తి పైసలు కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌ది అన్నారు .పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, రైతు రుణమాఫీ చేయక రైతులు ఇదేమని ప్రశ్నిస్తే, బేడీలు వేసి రైతులను వంచించింది రైతులు ఇంకా మర్చిపోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులూ రైతుల పేరుతో ఎన్ని డ్రామాలాడిన, పండి బోర్లిన రైతులు మిమ్ములను నమ్మే స్థితిలో లేరన్నారు. రైతులను వరి వేయద్దని చెప్పిన కేసీఆర్ తను మాత్రం 150 ఎకరాలలో వరి వేసిన విషయం రైతులు మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల అభివృద్ధికి పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి ఒక్క కుటుంబానికి రుణమాఫీ చేస్తుందాన్నారు .కాని కొన్ని టెక్నీకల్ సమస్యల వలన కొందరికి రుణమాఫీ కాలేదన్నారు .త్వరలోనే అర్హులందరికి రుణమాఫీ ఐతాదన్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే అగ్రి కల్చర్ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు.

ప్రభుత్వ విధానాలను ఎండగడతాం

- గజ్వేల్‌కి భారీగా తరలివచ్చిన రైతులు
- బీఆర్ఎస్ పార్టీ నేతలు యాదవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలను ఎండగడతామని ప్రజలకు రైతులకు మోసం చేస్తే తగిన బుద్ధి చెప్తామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పిలుపుమేరకు గజ్వేల్‌లో రుణమాఫీ కానీ రైతులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు దాదాపు ఐదారు వందల మంది రైతులతో ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా కాంగ్రెస్ విధానాల వల్ల రైతులు మోసపోతు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించినట్లు గుర్తు చేశారు. 100శాతం రుణమాఫీ చేయాలని కేవలం 40 శాతం రుణమాఫీ చేసి 100శాతం చేశామని ముఖ్యమంత్రి చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మరో 60 శాతం రైతులకు రుణమాఫీ చేసేది ఉందని దాని తప్పించుకునేందుకు రేవంత్ రెడ్డి విమర్శలకు దిగుతున్నారన్నారు. రాష్ట్రంలో రైతుల నుంచి కాంగ్రెస్కు ఎదురు దెబ్బ తలుగుతుందని అన్నారు. రైతులకు ధాన్యానికి ఇప్పటివరకు రూ.500 బోనస్ ఇవ్వలేదని బోకాస్ ప్రభుత్వం ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రైతు భరోసా, కౌలు రైతుకు సాయం, రైతు కూలీలకు ఇస్తానన్న హామీలు ఏమైనాట్లు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రైతు రుణమాఫీ ఫంక్షన్ లేకుండా షరతులు లేకుండా పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో 27 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దళిత కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అక్బర్ పేట మండలం బొప్పాపూర్ గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన బండమీది సాయిలు కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయడం హేయమైన చర్య అని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్ అన్నారు. స్థానిక కేవీపీఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో అదే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది కక్ష సాధింపుగా అతను చనిపోయిన సమయంలో శవాన్ని మోసుకెళ్లే సమయంలో కనీసం డప్పు కూడా కొట్టనివ్వకుండా అతని అంత్యక్రియలకు, అతని కుటుంబానికి ఎవరు సహకరించకూడదని హుకుం జారీ చేయడం దుర్మార్గమని, ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు అతని అంత్యక్రియలకు సహకరిస్తుంటే వారిని కూడా అడ్డుకోవడం ఏంటి అని అన్నారు. ఆధునిక కాలంలో నేటికీ కులతత్వ భావాలు ఇలాంటి అమాయకులపై ప్రభావం చూపుతున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక ఎస్ఐ, ప్రభుత్వ అధికారులు ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి కారకులపై చర్యలు తీసుకునేలా చూడాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్, ఎల్లయ్య, సత్యం పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా ఏడాదికి గాను 6వ తరగతిలో ప్రవేశము కొరకు ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఒక ప్రకటనలో కోరారు. ప్రవేశం కోరకు అభ్యర్థులు ప్రస్తుతం 5వ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్ లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు.ఇందు కోసం ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, అభ్యర్థి ఫోటో, అభ్యర్థి సంతకంను ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. దరఖాస్తు చేసుకోవడానికి 2024 సెప్టెంబర్ నెల 16వ తేదీ చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రవేశ పరీక్ష 2025 జనవరి 18న (శనివారం) ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు వెబ్‌సైట్‌ను చూడాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

మాల మహానాడు వర్గీకరణకు అడ్డుపడటం సమంజసం కాదు

- ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తేవాలని, జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటవారికి ఇస్తే సామాజిక న్యాయం జరుగుతుందని, మాల మహానాడు వర్గీకరణను అడ్డుపడటం సమంజసం కాదని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ అన్నారు. తక్షణమే ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు గురువారం సిద్దిపేట బీజేఆర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో సీఎం చెప్పిన విధంగా కాలయాపన చేయకుండా ఆర్డినెన్స్ తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-మర్కుక్

గ్రామ ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరికీ భాద్యత అని చేబర్తి గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి శ్వేత అన్నారు. గురవారం మండలంలోని చేబర్తి గ్రామంలో పలు వీదుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో బాగంగా గ్రామ ప్రంచాయతీ సిబ్బందితో పలు కాలనీల్లో గడ్డి మందును పిచికారీ చేయించారు. సీజన్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

అన్ని వర్గాలు నచ్చే పత్రిక ' నవతెలంగాణ '



నవతెలంగాణ- గజ్వేల్

అన్ని వర్గాలు నచ్చే పత్రికగా నవతెలంగాణ ముందుకు వెళుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతి చిన్న సంతోష్, ఎండి ఆరిఫ్ అన్నారు. గురువారం గజ్వేల్లో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య నుంచి వారి సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజాభిమానం పొందుతున్న ఏకైక దినపత్రికగా నవతెలంగాణ పేరు తెచ్చుకుంటు ందన్నారు. గతంలో ప్రజాశక్తిగా ప్రజలకు ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేసిందన్నారు. తొమ్మిది ఏళ్లుగా ప్రజల మధ్య ఉంటూ నవతెలంగాణ ప్రతి అక్షరం ప్రజల పక్షం నుంచి వార్తా కథనాలు అందిస్తున్నాయి. కార్మికులు కర్షకులు ఉద్యోగులు సామాన్య ప్రజానీకం నచ్చే విధంగా నవతెలంగాణ శీర్షికలు ప్రచురిస్తున్నారు. అంతేకాకుండా అందులో పనిచేస్తున్న సిబ్బంది సైతం నవ తెలంగాణ చూపించిన దారిలో నడుస్తూ పత్రిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. నవతెలంగాణ వైపు ప్రజలను ప్రజా ప్రతినిధులను ఆకర్షించేలా వార్తా కథనాలు ప్రచురిస్తున్నారు. రాష్ట్రంలోనే కాకుండా గజ్వేల్ ప్రాంతంలో కూడా నవతెలంగాణ దినపత్రిక నైతిక విలువలతో పని చేస్తుందని చెప్పారు.

నైతిక విలువలకు కట్టుబడి ఉన్న పత్రిక ' నవతెలంగాణ '

- గజ్వేల్ ఎంపీడీవో ప్రవీణ్



నవతెలంగాణ-గజ్వేల్

గత తొమ్మిది ఏళ్లుగా నవతెలంగాణ దినపత్రిక నైతిక విలువలకు కట్టుబడి ప్రజల పక్షాన ప్రతి అక్షరాన్ని అందిస్తూ ప్రజా దీవెన పొందుతుందని గజ్వేల్ ఎంపీడీవో ప్రవీణ్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల కోసమే అన్నట్లుగా ప్రచురిస్తున్నారని మంచి ఆదరణ పొందుతుందని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజలకు కావలసిన సౌకర్యాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ముందు సాగుతుందన్నారు. భవిష్యత్తులో మరింత ఎదగాలని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక సామాజిక కార్మిక ఉద్యోగ తదితర సమస్యల పట్ల తక్షణము స్పందిస్తున్న పత్రికల్లో నవతెలంగాణ ఒకటని అన్నారు.

ఎస్సీ వర్గీకరణలో సామజిక న్యాయం ఉంది




నవతెలంగాణ-తొగుట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ఏర్పాటు కోరుకోవడం ఎంత న్యాయముందో ఎస్సీ వర్గీకరణ కోరుకోవడంలో కూడా అంతే న్యాయ ముందని తొగుట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. తొగుట మండల కేంద్రంలో మండల మాదిగ,మాదిగ ఉప కులాల వర్గాల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, వర్గీకరణ రాష్ట్రాల వారీగా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చు అని న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు స్వాగతిస్తున్నామన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు ఇచ్చిన తీర్పును అన్ని వర్గాల ప్రజలు గౌరవించాలన్నారు. కోర్టు తీర్పును గౌరవించని వారు చట్ట వ్యతిరేకులు, ఎన్నో ఏళ్లుగా మాదిగ ఉపకులాల వారు ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటాన్ని గుర్తించిన న్యాయస్థానం వారి యొక్క పోరాట ంలోన్యాయం ఉన్నదని సుప్రీంకోర్టు సామాజిక న్యాయ కోణంలో ఆలోచిం చి తీర్పు ఇచ్చారన్నారు. ఈ వర్గీకరణ వల్ల ఎస్సీల్లోని ఏ వర్గానికి గాని ఏ కులానికి గాని అన్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సామాజిక వర్గాల నాయకులు బెజగామ ఆంజనేయులు , లింగాల మహేష్, తదితరులున్నారు.

మురికి కాలువలను నిర్మించి పంటల పొలాలను కాపాడాలి

- అధికారులను ఆదేశించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ పంపు హౌజ్ నీరు నూతన పంపు హౌజ్ సీపేజ్ నీరు రైతు పొల్లలకి రావడం వలన పంట నష్టం జరుగుతుందని, ఎస్సీ కాలనిలో నీరు వచ్చి ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజిక వర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి నూతన మురికి కాలువలను నిర్మించి పంట పొలలను కాపాడలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం నీటి పారుదల ఈఈ వేణుగోపాల్ , డీఈ రమేష్ నూతన మురికి కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే నూతన మురికి కాలువను నిర్మించి రైతుల పంట పొలాల్లోకి నీరు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో. జే ఈ ప్రవీణ్, రైతులు ఊళ్లేంగాల శంకర్, సాయి, తుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి, చిక్కుడు గోపాల్, తదితరులున్నారు.

చేసింది గోరంత ...చెప్పేది కొండంత

- ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- చైర్ పర్సన్ వనిత



నవతెలంగాణ-దుబ్బాక

ఏకకాలంలో రుణమాఫీ పేరిట కాంగ్రెస్ సర్కారు తెలంగాణ రైతులను మోసం చేసిందని, రుణమాఫీ చేసింది గోరంత అయితే మొత్తం చేశామంటూ కొండంతగా గొప్పలు చెప్పుకుంటున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఎద్దేవా చేశారు. అడ్డగోలు ఆంక్షలు విధించి రూ.2 లక్షల రుణమాఫీ చేయకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ ఆగస్టు 15 లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతానని బీరాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కొంతమంది రైతులకే చేసి యావత్ తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేశామంటూ జబ్బలు చర్చుకుంటున్నారని విమర్శించారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రైతులను అవమానించడమేనని భావిస్తున్నామన్నారు. వెంటనే రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు.

వేధింపులు, ఈవిటీజింగ్‌ను ధైర్యంగా ఎదుర్కోవాలి

- సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-దుబ్బాక

వేధింపులు, ఈవ్ టీజింగ్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని అలాంటి ఆపదలో చిక్కుకున్నట్లయితే వెంటనే 100 నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలని సీఐ పాలెపు శ్రీనివాస్ కోరారు. మహిళల రక్షణ వారి భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్ బృందాలు శ్రమిస్తున్నాయన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళ చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్, షీ టీమ్స్ పనితీరు, ఇతర అంశాలపై సీఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తూ ఈవిటీజింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) చట్టం ప్రకారం తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సివస్తుందని హెచ్చరించారు. వేధింపులకు గురైతే 100, చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ నేరాలకు 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సయ్యద్ జమీర్ ముహియోద్దీన్, ఉపాధ్యాయ బృందం, షీ టీమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ టైర్ కింద పడి వ్యక్తి మృతి

- ఎస్ఐ అపూర్వ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

ట్రాక్టర్ టైర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం నారాయణ రావుపేట మండల కేంద్రంలో జరిగింది. ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండేపల్లి రాజు (43) నారాయణరావుపేట గ్రామానికి చెందిన రత్నాకర్ రెడ్డి ట్రాక్టర్ తీసుకొని కోనయ్య గారి నరసింహులు పొలం దున్నడానికి వెళ్ళినా డు. ట్రాక్టర్ దగ్గర నిలబడి ఆన్ చేయగా ట్రాక్టర్ గేర్ లో ఉన్నది. ట్రాక్టరు ఆన్ కావడంతో ముందుకు వెళ్ళింది. పక్కనే నిలబడి ఉన్న రాజు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పెద్ద టైరు కింద పడిపోయాడు. వెంటనే రాజును ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెవిలో నోట్లో నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో చనిపోయాడు. ట్రాక్టర్ల ఇంజన్ పెద్ద టైర్ కింద పడి చనిపోయాడని కుమారుడు భగవాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి




నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన తొగు ట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి కూతురి వివాహానికి గురు వారం దుబ్బా క నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, యెన్నం భూపాల్ రెడ్డి, కొంగరి నర్సింలు, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, సీనియర్ నాయకులు పడాల మల్లేశం, కనకయ్య, పోచయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, అనంతుల శ్రీనివాస్ దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి ఉపాధ్యక్షుడు కడుదురి నరేందర్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి అల్వాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఆంధ్రజ్యోతి శ్రీను, తదితరులున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక

- పలు వివాహాలకు హాజరు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన(బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)చేపూరి శేఖర్ గౌడ్ తమ్ముడు మహేష్ గౌడ్- మాహిక అలాగే పోతారం గ్రామానికి చెందిన సంరెడ్డి నీలంరెడ్డి కుమారుడు జితేందర్ రెడ్డి- రేవతిల వివాహాలకు గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బులు రాజలింగం గౌడ్, నాయకులు కొత్త దేవి రెడ్డి, బిఆర్ఎస్వి దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి పావని సురేష్ గౌడ్, పాల్గొన్నారు.

కిలోమీటర్ రోడ్డు ఏడాది కాలంగా నిలిచిపోయే

- మురికి నీరు మొత్తం రోడ్డుపైకి పారుతుందాయే
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రజలకు శాపమాయే
- కేసీఆర్, హరీశ్ రావు కన్నెత్తి చూడలేదు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తే సహకరిస్తాం బాధితులు
- స్థానిక అధికారులతో చర్చిస్తానన్న మాజీ ఎమ్మెల్యే





నవతెలంగాణ-గజ్వేల్

ఏడాదికాలంగా ఇందిరా పార్క్, కోట మైసమ్మ రోడ్డు నిలిచిపోయింది. రోడ్డుకు ఇరుపక్కల మురికి కాల్వల నిర్మాణం పూర్తి కాకపోవడంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మురికి కుంటగా మారింది. స్థానిక ఢిల్లీ వాలా హెూటల్ నుంచి మురికి కాల్వల నిర్మాణం చేపట్టి ఎంపీడీవో కార్యాలయం వద్ద నిలిపివేశారు. రోడ్డు ఇరువైపులు ఉన్న ఇంటి యజమానులు కోర్టుకు పోవడంతో నిర్మాణ పనులు అడుగడుగునా నిలుస్తూ ముందుకు సాగాయి. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రోడ్డు నిర్మాణం పూర్తిగా నోచుకోలేకపోయింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల భారీ వర్షాలకు మురికి కాల్వల నిర్మాణం పూర్తిగా లేకపోవడం వల్ల వర్షం నీరు ఇండ్లలోకి వెళ్ళింది. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. 500 మీటర్ల వరకు మురికి కాల్వ నిర్మాణం చేపట్టవలసింది. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఈ విషయంలో శ్రద్ధ చూపినప్పటికీ కోర్టు కేసులో మూలంగా ముందుకు సాగడం లేదని చెప్తున్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కొందరికిచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం వల్ల కోర్టుకు వెళ్లారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి మంత్రి హరీశ్ రావు గజ్వేల్ పట్టణ రోడ్ల విస్తరణ విషయంలో పట్టించుకోలేకపోయారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు గత ప్రభుత్వం ఆదుకోలేకపోయింది. సుమారు 160 మంది బాధితులు ఉండగా 35 మంది వరకు డబుల్ బెడ్ రూమ్‌ల్లో అవకాశం ఇచ్చారు. వారు కూడా సరైన పట్టాలు అందించలేకపోయారు. అప్పటి ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్న నాయకులు గజ్వేల్ అభివృద్ధి ముఖ్యంగా రోడ్ల విస్తరణ విషయంలో దృష్టి పెట్టలేదు. కాంట్రాక్టర్, అధికారులు కలిసి ఇందిరాపార్కు, కోట మైసమ్మ రోడ్డు విస్తరణ చేశారు. ఇండ్ల తొలగింపు వరకు మాత్రమే పట్టించుకుంది. ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం జరగాలని ప్రతిపక్షం సైతం ధర్నాలు రాస్తారోకోలు చేశారు. గత ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిం చింది. స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన నిర్లక్ష్యం చేశారని విమర్శలు ఉన్నాయి. ఇండ్ల తొలగింపులో బాధితులకు ఇల్లు కేటాయించి రోడ్డు పూర్తి చేయాలని అనేకసార్లు స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి ఆ ఏరియా ప్రజలు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోయింది. గతంలో గజ్వేల్ ఇంచార్జిగా పనిచేసిన మంత్రి హరీశ్ రావు ఒక్కసారి కూడా రోడ్డు పనులను పరిశీలించలేకపోయారు. హరీశ్ రావు పరిశీలిస్తే రోడ్డు దుస్థితి ఇలా ఉండేది కాదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం ఇండ్లు కేటాయిస్తే రోడ్డు విస్తరణ పూర్తయ్యదని ఇండ్లు కోల్పోతున్న వారు చెప్తున్నారు.


రూ.12 కోట్ల నిధులు మంజూరు చేశారు

గజ్వేల్ పట్టణంలో ఇందిరా పార్కు, కోట మైసమ్మ రోడ్డు విస్తరణకు గత ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులను మంజూరు చేసి సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టివ్వాలి. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలి. 2019లో ఈ రోడ్డు పనులు ప్రారంభించి ఇప్పటికీ ఆరు ఏళ్లు అవుతున్న పనులు పూర్తికాలేదు. మరో కిలోమీటర్ రోడ్డు పూర్తి కావాల్సింది. దీని పూర్తి చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరుకు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తమకు కేటయించి సర్టిఫికెట్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

కాంగ్రెస్ భరోసా ఇస్తే

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తే మురికి కాలువల నిర్మాణానికి సహకరిస్తామని బాధితులు చెప్తున్నారు. ఇండ్లు కోల్పోతున్నవారు మురికి కాల్వ నిర్మాణంకు సహకరిస్తే రోడ్డు పనులు పూర్తి చేస్తామని సంబంధిత శాఖ అధికారులు చెప్పుకొస్తున్నారు. మురికి కాల్వలు పూర్తి కాకపోవడంతో మురికి మొత్తం రోడ్డుపైకి ఇండ్లలోకి వెళ్తుంది. మున్సిపల్ శాఖ అధికారులు ఇటీవల చర్యలు తీసుకొని కొంతవరకు తాత్కాలిక పనులు చేపట్టారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి భరోసా ఇస్తే తాము రోడ్డు, మురికి కాలువల నిర్మాణానికి సహకరిస్తామని చెప్తున్నారు.

స్థానిక అధికారులతో చర్చిస్తా



ఇంద్ర పార్క్ ,కోట మైసమ్మ రోడ్డు విస్తరణ విషయంలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించి ముందుకు వెళ్తాం. ప్రజల ఇబ్బందులను గుర్తిస్తాం. పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద మురికినీరు నిల్వడంతో ప్రజలకు ఇబ్బందులు ఉన్నట్టు తన దృష్టికి వచ్చింది. ఇల్లు కోల్పోయిన వారితో కూడా చర్చిస్తాం. పరిష్కారానికి కృషి చేస్తా.

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

వ్యవసాయ కార్మికులకు రూ.12వేల హామీని వెంటనే అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి



నవతెలంగాణ-కొండపాక

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. బుధవారం వెలికట్ట చౌరస్తా వద్ద విలేఖరులతో మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వెస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని అన్నారు. 2012 ఏడాదిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకురావడం జరిగిందని రెండు ఏళ్లకు ఒకసారి వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచడం కోసం వచ్చిన జీవోను గత ప్రభుత్వం సవరించలేదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం నేటికీ ఆ జీవోను సవరించలేదు కొత్త జీవోను తీసుకురాలేదు వెంటనే కొత్త వేతన జీవోను తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఆర్థికంగా వేతనాలు పెంచాలని రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామసభలు నిర్వహించి కూలీలకు న్యాయం చేయాలని కోరారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26వ, 27వ, 28వ తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక ఖకశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఉన్న 22 కోట్ల వ్యవసాయ కార్మికులకు కేంద్ర సమగ్ర శాసన చట్టం చేయాలని కోరారు.

రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలు

- వరి ఏస్తే ఉరి అన్న ద్రోహులు ధర్నా చేయడం సిగ్గుచేటు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

గత ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తె ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులూ రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నరని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ మండిపడ్డాడు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోకుండా, అధికారం పోగానే రైతుల పేరుతో ధర్నాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. 2014 ఏడాదిలో బీఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో రూ.లక్ష రుణమాఫీ అని చెప్పి ,10ఏళ్ల కాలయాపన చేసి కనీసం మిత్తి పైసలు కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌ది అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, రైతు రుణమాఫీ చేయక, రైతులు ఇదేమని ప్రశ్నిస్తే, బేడీలు వేసి రైతులను వంచించింది రైతులు ఇంకా మర్చిపోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులూ రైతుల పేరుతో ఎన్ని డ్రామాలాడిన రైతులు మిమ్ములను నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి ఒక్కకుటుంబానికి రుణమాఫీ చేస్తుందాన్నారు. ఈ కార్యక్రమం లో చిన్నకోడూరు మండలపార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, నాయకులు పొన్నలా రాజేష్, కొమ్ము సంపత్, పాకాల భూపతి రెడ్డి, మంత్రి సురేందర్, కొమ్ము కనకయ్య, మందపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ ముందు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మండల వ్యాప్తంగా విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమైదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని, స్కావెంజర్స్ పోస్టులను భర్తీ చేయాలని, జిల్లా విద్యాశాఖ అధికారులు పర్మిషన్ లేని స్కూల్స్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. సిద్దిపేట మండలంలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనిపైన స్థానికగా ఉన్న ఎంఈఓ స్పందించడం లేదని, ఎంఈఓ పర్మిషన్ లేకుండా నడుపుతున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలపై ఇంతవరకు కూడా చర్యలు తీసుకోకపోవడం వల్ల విద్యాశాఖ అధికారులకు ముడుపులు ముడుతున్నాయ అనే అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్, పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్, భాను, పట్టణ నాయకులు షారుక్, నవదీప్, సాయి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలి



నవతెలంగాణ-తూప్రాన్

చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 266/1 గల మొత్తం భూమిని రెవెన్యూ భూమిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోని భూమిలేని పేదలకు, రైతులకు పంచాలని సీపీఐ (ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏం.మల్లేశం డిమాండ్ **చేశారు.** చిట్టోజిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 266/1 భూమిని రెవెన్యూ స్వాధీనంలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని, భూమిలేని పేదలకు మిగులు భూమి పంచాలని కోరుతూ గురువారం చిత్తోజు పల్లి గ్రామం నుంచి తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం వరకు సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తూప్రాన్ ఆర్డీవోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 266/1 గల మొత్తం భూమిని రెవెన్యూ భూమిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోని భూమిలేని పేదలకు, రైతులకు పంచాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, జిల్లా అధ్యక్షులు దేవయ్య, భూపోరట కమిటీ కన్వీనర్ కోటగిరి మల్లేశం, నాయకులు శ్రీనివాస్, ఏ.రాజు,పర్శరములు, ఎలం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట దళితులకు దళిత బంధు ఏది..?

- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా డబల్ బెడ్ రూమ్‌లు
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్, నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

కేవలం దళిత బంధును హుజురాబాద్ ఉప ఎన్నికల గురించి తీసుకువచ్చారని, అక్కడే 2వేల మంది దళిత కుటుంబాలకు దళిత బంధు ఇచ్చారని, సిద్దిపేట దళితులకు దళిత బంధు ఏదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట కౌన్సిలర్ రియాజ్, నాయకులు సాకి ఆనంద్ , ఆలకుంట మహేందర్, ఎల్లం యాదవ్, బుచ్చిరెడ్డిలు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా నిధులు నిర్వహించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ దళితులకు ఏం చేశారని ప్రశ్నించారు. సిద్దిపేటలో దళితులపై కేసులు నమోదు అయినప్పుడు కలెక్టర్‌తో మాట్లాడదామని పిలువగా, నాటి మంత్రి హరీశ్ రావు పర్మిషన్ లేకుండా సిద్దిపేటకు రానని శ్రీనివాస్ అన్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేశారన్నారు. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని, త్వరలోనే అందరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల కు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే మైనార్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ, వారు ఆర్థికంగా, రాజకీయంగా, ఎదిగేందుకు కృషి చేస్తుందన్నారు. గత నాలుగు రోజులుగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న సంఘటనలకు బీఆర్ఎస్ నాయకులు కారణమన్నారు. మొదటగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ పై ఫినాయిల్ పోసి అవమానించార న్నారు. అదేవిధంగా ఫ్లెక్సీలను చింపడం దారుణమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక బ్యానర్లు, ఫ్లెక్సీలు అని చెపుతూ గుండా రాజకీయం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిద్దె రవి, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మద్యం మత్తులో మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి పర్షికుంట వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానిక సీఐ బి. సైదా కథనం ప్రకారం... రాజిరెడ్డిపల్లి గ్రామంలో నివాసముం టున్న బుడిగ జంగాలకు చెందిన పనేటి చంద్రం (30)దినసరి కూలీల పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అటు కుటుంబ పోషణ భారం అవడంతో తరచూ భార్యాభర్తలు గొడవపడేవారు. ఇటీవల భర్త మద్యానికి బానిసై భార్యా పిల్లలను పట్టించుకోవడంలేదని భార్య అనిత పుట్టింటికి వెళ్ళిపోయింది. రోజు గజ్వేల్ పట్టణ పరిసరాల్లో తిరుగుతూ మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ వెళుతూ ఇంటికి వెళ్లేవాడు. గురువారం సాయంత్రం పార్శికుంట వద్ద చెట్టుకు ఓ వ్యక్తి కురివేసుకున్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ సైదా పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని చెట్టు నుంచి కిందకి దింపి విచారించగా చంద్రముగా స్థానికులు గుర్తుపట్టారు. వెంటనే శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలించారు. కాగా మృతుడికి భార్య అనిత, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు, ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న సీఐ సైదా తెలిపారు.


వివాహానికి నగదు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కమ్మరి రాజవ్వ మనవరాలు సుప్రియా వివాహానికి మర్కుక్ మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు రూ.11వేలు, ఉపసర్పంచ్ స్వామి, టీ బాలకృష్ణలు రూ.1000 నగదును మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్‌తో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బబ్బూరి నర్సింలు గౌడ్, తదితరులున్నారు.

గ్రంధాలయానికి పుస్తకాలను ప్రదానం చేసిన ప్రొఫెసర్ కోల ఆనంద కిషోర్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ గ్రంథాలయానికి గురువారం ఎన్ఐటీ ప్రొఫెసర్ కోల ఆనంద కిషోర్ పుస్తకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆనంద కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లో చదువుకొని వరంగల్‌లో ప్రొఫసర్ గా విద్యార్థులకు పాఠాలు చెబుతున్నానని అన్నారు. యువత కష్టపడి చదువుతూ, ఉన్నత స్థానాలను అందుకోవాలని, భవిష్యత్ లో పోటి పరీక్షలకు ఉపయోగపడే వివిధ రకాల పుస్తకాలను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, నాయకులు వడ్డేపల్లి మల్లేశం, ఎదులాపురం తిరుపతి, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, చందుపట్ల వీరసోమయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అండదండలతోటే హరితహారం చెట్లు నరికివేత

- సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

హరితహారంలో నాటిన చెట్లను ఓ ప్రయివేటు వ్యక్తి అధికారుల అండదండలతోనే చెట్లను నరుక్కుంటూ విద్యుత్ లైన్‌ను తన కోళ్ల ఫారం వద్దకు తీసుకు వెళుతున్నాడని మద్దూరు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సలాక్ పూర్, గ్రామ క్రాసింగ్ నుంచి ముస్త్యాల శివారులో నిర్మిస్తున్న కోళ్లఫారానికి విద్యుత్ లైన్ తీసుకు వెళ్లేందుకు రైతుల పొలాలలో నుంచి తీసుకు వెళ్లకుండా రోడ్డుకు ఇరువైపులా హరితహారంలో నాటిన చెట్లను నరక్కుంటూ విద్యుత్ లైన్ కోళ్ల ఫారం వద్దకు తీసుకువెళ్తున్నాడని తెలిపారు. హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు చెట్లుగా మారి రోడ్డుకు ఇరువైపులా పెద్దగా పెరిగిన చెట్లను సదరు వ్యక్తి చెట్లను నరుక్కుంటూ వెళ్లడ ంపై అధికారులకు గతంలో ఫిర్యాదు చేసిన వారు పట్టిం చుకోలేదని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారం రోజు లు ఆపి తర్వాత అధికారులు మామూలకు అమ్ము డుపోయి చెట్లను నరికి వేస్తున్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. హరితహారం చెట్లను నరికి వేసిన కోళ్ల ఫారం వ్యక్తిపై సహకరించిన అధికారులపై జిల్లా అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ విస్తరణ అధికారులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ పంచాయతీ భవనంలో గురువారం ఈదులపల్లి గ్రామ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్ బదిలీపై వెళ్లిన సందర్భంగా.. అలాగే మండల పరిధిలోని ఏడాకులపల్లి వ్యవసాయ క్లస్టర్ నుంచి బదిలీపై వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారి రేణుకకు గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగత, వీడ్కోలు పలికారు.ప్రభుత్వ అధికారులకు తాము చేసిన సేవలు గుర్తిండి పోతాయని గ్రామస్తులు రైతులు కొనియాడారు.



ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎంపీటీసీల పురం అధ్యక్షులు శంకర్ పాటిల్, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు గుంటక శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో చిక్కుడు కిరణ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు కిరణ్ కు మూడు ఏళ్లలోపు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి చిక్కుడు కిరణ్ కుటుంబాన్ని ఆదుకునేలా



చూస్తామన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయి సహకారం అందిస్తామన్నారు. ముదిరాజ్ సంఘం నుంచి పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, గుంటుకు యాదగిరి, చిక్కుడు ప్రసాద్, రాజు తదితరులు పరామర్శించారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం 190 ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు చేసుకున్నారు. గురువారం స్థానిక మహేశ్వరి థియేటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు యం విజయ్, విట్టల్, విజయ్ కుమార్, సుధాకర్, నాగిశెట్టి, నర్సిములు, బస్వరాజ్, షార్పప్ప, రంగయ్య గౌడ్ మల్లయ్య థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మాజీ జెడ్పీటీసి అంజయ్య
నవతెలంగాణ-రాయికోడ్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ జెడ్పీటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగాల బారిన పడిన పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారు అన్నారు. పార్టీలకు అతీతంగా సీఎం



రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రియాజ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన కౌన్సిలర్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్‌లోని 3వార్డు పూదరి రామచంద్ర కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న స్థానిక 3 వార్డ్ కౌన్సిలర్ మరకంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ హాజరయ్యారు. గురువారం వివాహాని హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేష్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ ఏల వెంకటేష్, బెదరమైన మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా రాజమల్లయ్య



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన చామంతుల రాజమల్లయ్యను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయ ఆవరణంలో సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా పండుగ మల్లయ్య, పిట్టల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జడగల సతీష్, సహాయ కార్యదర్శిగా తేలు యాదగిరి, కార్యదర్శులు కొత్తూరి రాజేందర్, కోనవేని కిషన్, తాడెం శంకర్, సంయుక్త కార్యదర్శులుగా దొంతరవేణి ఆంజనేయులు, కోతి ఉదయ్‌భాస్కర్, అట్ల లక్ష్మణ్, కోశాధికారిగా రంగరవేని వెంకటస్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

వైభవంగా సంకష్టహర చతుర్థి

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురువారం సంకష్టహర చతుర్థి వేడుకలు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం



దంపతులచే గోపూజా కార్యక్రమం నిర్వహించారు గణపతి అధర్వశీర్ష పారాయణాలు జరిగాయి. సాయంత్రం ఐదు గంటలకు గణపతికి విశేష పూజలు నిర్వహించి సహస్ర మోదక హవనం చేశారు. తర్వాత ఎ్ ్రా ం్ర్ణా ఎ్ ్రా తి వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల జయధ్వానాలతో కాగా విజయదుర్గా మాతకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు. తర్వాత గణపతికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు. సిరిపురం శివకుమార్ జరిగింది. తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మోహన కృష్ణ శర్మ వేదవ్యాస శర్మ లక్ష్మణ రావు వైదిక కార్యక్రమాలు నిర్వహించగా క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు నరసింహ రెడ్డి శ్రీశైలం, మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా డాక్టర్ దంపతుల వివాహం

నవతెలంగాణ-జహీరాబాద్

అంగరంగ వైభవంగా డాక్టర్ దంపతుల వివాహం జరిగింది. పటాన్‌చెరువు పట్టణం పార్టీ గ్రామ పరిధిలో గల ఎస్‌వి ఆర్ కళ్యాణమండపంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఉషా కిరణ్ దిగంబర్ రావుల కుమారుడు డాక్టర్ ప్రణయ్ సాయి, డాక్టర్ ప్రవళికల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి రాజకీయ ప్రముఖులతో పాటు సంగారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గం ప్రముఖ వైద్యులు, నర్సింగ్ హోమ్ల నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తమ కుమారుడు ప్రణయ్ సాయి వివాహానికి హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ఉషా కిరణ్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఆలయ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట లోపలికోట హనుమాన్ మందిరం స్థిరాస్తులను కొంత మంది ధ్వంసం చేస్తున్నారని హనుమాన్ మందిరం ఆలయ భక్త బృందం ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండానే నాలుగు షెటర్లలోని ఒక షట్టర్‌పై కప్పును ఇష్టానుసారంగా తొలగించారని వారు తెలిపారు.. స్లాబును తొలగించి రేకులు వేస్తానని ఆలయం ఆస్తిని సర్వనాశనం చేస్తున్నాడని ఆలయ భక్త బృందం ఆరోపించారు. అయితే ఈ హనుమాన్ మందిరం స్థిరాస్తులపై ట్రిబ్యునల్ కోర్టు కేసులో నడుస్తుండటంతో ఈ హనుమాన్ మందిరం ఆస్తిపై ఎలాంటి మరమ్మత్తులు చేయకూడదు, కానీ దీనిని ఆపమని అడిగిన ఆలయ భక్త బృందం సభ్యులను దూషిస్తున్నారని తెలిపారు. దీనిని పగలగొట్టకుండా ఆపమని అడిగితే ఎండోమెంట్ అధికారి అయిన కమిషనర్ పర్మిషన్ లేకుండానే ఈవో రుద్రప్ప వారికి మద్దతుగా ఉండడం మంచిది కాదని, దీనిపై సత్వరమే పై అధికారులు చర్యలు తీసుకోవాలని మందిరానికి సంబంధించిన కమిటీ సభ్యులు కోరుతున్నారు.



దత్తగిరిలో మృత్యుంజయ యజ్ఞం

హాజరైన సంగారెడ్డి డిఆర్డిఏ జ్యోతి
నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమంలో బుధవారం రాత్రి మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. వైదిక పాఠశాల విద్యార్థుల వేద మంత్రాల మధ్య మృత్యుంజయ మహా యజ్ఞం రాత్రి పది గంటలకు పూర్ణాహుతి జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల విదియ రోజున



మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తామని నిర్వాహకులు రాచయ్య స్వామి, వెంకటేశం గుప్తా, రాజు పాటిల్, పేర్కొన్నారు, కాగా ఆశ్రమంలో బసవపురాణం ప్రతినిత్యం కొనసాగుతుంది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యాటెల్లి ప్రవీణ్ కుమార్ – అవని వివాహానికి పెద్దకోడూర్ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ హాజరై నూతన వధూవరులను దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగాల సాయి, తదితరులున్నారు

పుస్తె మట్టెలు అందజేసిన గిరి కొండల్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లీ కళ్యాణ్ కుమార్ దంపతులకు పూస్తె మట్టెలను మద్దూరు మాజీ జెడ్పీటీసీ టీపీసీసీ కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, దాసరి నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగాల సాగర్, ముదిరాజ్ సంగం నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన ముగ్గురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగారావు అందచేశారు. కార్యక్రమంలో మూడోజు సిద్దులు, వెంకటేశం పాల్గొన్నారు.

